శ్రీ మద్ధన్వంతరయేనమః.

# వైద్య శిరోమణి.

జ్యోతిశ్శాస్త్రవిద్యావిశారద, ఆయుర్వేద

జోగినేని వెంకటాద్రివుగారిచే

రచియింపబడినది.

మల్లాది సత్యనారాయణమూర్తిగారిచే

పరిష్కరింపబడెను.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము

నిడమర్తి వెంకట కృష్ణమూర్తి బ్రదరు వారిచే

శ్రీ కృష్ణా ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

1923.

కాపీరైటు రిజిస్టర్డు.] [వెల 1—0—0.

MST 48

# విజ్ఞాపన.

జగదీశ్వరుఁడు సమస్త జగత్తును సృష్టించి, ఆజగత్తునందు గల జంతుజాలము యొక్క చతుర్విధ పురుషార్థములకు దేహదార్ఢ్యము, నిరోగత, ముఖ్యమని ఎంచి ఎనిమిదిభాగములుగను, వేయి అధ్యాయములుగను, లక్షశ్లోకములు గల ఆయుర్వేదమును నిర్మించి చతుర్ముఖున కొసఁగ నాయన సర్వవిద్యాదక్షుఁడగు దక్షున కుపదేశించెను. ఆయన తన ప్రియశిష్యులు జగచ్ఛ్రుతువగు సూర్యపుత్రులు నగు అశ్వినుల కుపదేశించెను. వారు దానిని సహస్రాక్షున కుపదేశించిరి. లోకత్రియనేత యగు ఆసునాసీరుఁడు భరద్వాజాది మహర్షుల కుపదేశింప నది వారివారి బుధ్యనుసారముగ వేర్వేరుసంహితలుగ జేయబడి ప్రాణులకు గల్గు సర్వరుజములు బాపుటకు మార్గదర్శకములై విరాజిల్లుచుండె. నిటీవల ఆయుర్వేదవేత్త లనేకములగు గ్రంథములు రచించిరి. అవి అన్నియు దేవభాషయం దుండుటచేత పండితులకు మాత్రము సయోగముగ నుండుటచేతను, తదితరులకు నవి దురవగాహములై యున్నందునను, వైద్యనామధారులగు వైవస్వత దూతలెందరో ఎందరిని తమ ప్రభుసభకు బంపుటయే గాక రోగుల ఇళ్లు విభూతి బుట్టలు జేయుచుండుటయు జూచి నేను చిరకాలమునుండి వైద్యము జేయుచు నాయనుభవమందుగల మందులు నిందు పొందుపరచి, బీదలు కొద్దివిద్యగల వారు తమంతట తాము వైద్యము నిరపాయకరముగ చేసికొనుటకు రహస్యము లన్నియు బయలు బరచి నేనీగ్రంథమును వ్రాసితిని.

కలవచర్ల, కానూరుపోస్టు.
తణుకు తాలూకా,
కృష్ణాజిల్లా.

ఇట్లు సజ్జన విధేయుఁడు,
జ్యోతిర్విద్యావిశారద, ఆయుర్వేదవైద్య,
జోగినేని వెంకటాద్రి. ది 1—1—1923.

# మాత్రా ప్రమాణ వివరము.

8 ఆవగింజలు— 1 యవ.

4 యవలు— 1 గురిగింజ.

2 గురిగింజలు— 1 వల్లము.

6 గురిగింజలు— 1 మాషము.

28 గురిగింజలు— 1 నిష్కము.

4 మాషములు— 1 శాణము. ధరణము. టంకము.

2 శాణములు— 1 కోలము.

2 కోలములు— 1 కర్షము.

2 కర్షములు— 1 అర్ధఫలము.

2 అర్ధఫలములు— 1 ఫలము.

2 ఫలములు— 1 ప్రిసృతి.

2 ప్రసృతులు— 1 కుడసము.

2 కుడవములు— 1 శరావము.

2 శరావములు— 1 ప్రస్థము.

4 ప్రస్థములు— 1 ఆఢకము.

4 ఆఢకములు— 1 ద్రోణము.

2 ద్రోణములు— 1 కుంభము.

100 ఫలములు— 1 తులా.

20 FEB 19

శ్రీమద్గణాధిపతయేనమః.

# వైద్యశిరోమణిః.

ఆంధ్రతాత్పర్యసహితం.

శ్లో॥ నమామిధన్వంతరిమాదిదేవం। సురాసురైర్వందిత పాదపద్మం
లోకేజరారుగ్భయమృత్యునాశం। దాతారమీశంవివిధౌషధీనాం॥

తాత్పర్యము. సురాసురులచేత నమస్కరింపఁబడిన పాదపద్మములు గలవాడున్ను, లోకమునందు జరారుగ్మృత్యువులను హరించువాడును, సమస్తౌషధముల కధిపతియును, ఆదిదేవుడును, అగు ధన్వంతరిని గూర్చి నమస్కరించుచున్నాను.

శ్లో॥ సర్వగ్రంథాన్ సమాలోక్య। సర్వలోకహితాయచ
కథ్యతే వెంకటాఖ్యేన। నామ్నా వైద్యశిరోమణిః॥

తా॥ సర్వవైద్యగ్రంథములను చక్కగ పరిశీలనచేసి, జనులయొక్క హితము నిమిత్తమందలి శ్రేష్ఠములైన యోగములు సంగ్రహించి, చికిత్స ప్రధానముగాగల వైద్యశిరోమణి యను యీ గ్రంథము పద్మనాయక వంశజులగు వెంకటాఖ్యునిచే చెప్పఁబడుచున్నది.

## — నాడీజ్ఞానహీనవైద్యదోషము. —

శ్లో॥ నాడీగతిమవిజ్ఞాయ చికిత్సాంయః కరోతిచ।
ఆరోహతిగిరిం సోంధస్తస్యయాన సమంవిదుః॥

తా॥ ఏవను నాడిగతి విశేషంబుల నెఱుగక చికిత్సజేయబూనునో వాఁడు పర్వతము నెక్కుటకు ప్రయత్నించు అంధునివలె భంగపడును॥

### స్త్రీపురుషనాడీ భేదము.

శ్లో॥ స్త్రీణామూర్ధ్వముఖః కూర్మః కూర్మః పుంసాంపునరధోముఖః
అతః కూర్మవ్యతీకారాంతా త్సర్వత్రైవ వ్యతిక్రమః
లక్ష్యతేదక్షిణేపుంసాం। యాచనాడీ విచక్షణైః
కూర్మభేదేన వామానాం। వామేచై వావలోక్యతే॥

తా॥ నాభి కూర్మము స్త్రీలకు ఊర్ధ్వముఖముగను పురుషులకు అధోముఖముగ నుండుటవలన, స్త్రీ పురుషులకు, నాడులుకూడా వ్యత్యస్తముగనుండును. కాబట్టి స్త్రీలకు వామభాగమునందును పురుషులకు దక్షిణభాగమునందును పరీక్షింపవలయును.

### అష్టధాతు స్థానములు.

శ్లో॥ నాడ్యోష్టౌస్థానాని పాత్కంఠనాసోపాంత సమాశ్రితాః
పాదయోర్హస్తయోర్ఘ్రాణ। మూలయోః కంఠమూలయోః

తా॥ హస్తగత నాడులు రెండు. పాదద్వయగతనాడులు రెండు. కంఠమునకిరు పార్శ్వములయందుండు నాడులు రెండు. నాసికమున కిరు పార్శ్వములయందుండు నాడులు రెండు. అనినాడులు ఎనిమిదివిధంబులు

శ్లో॥ పాదయోర్నాడికాస్థానం। గుల్ఫస్యాంగుళికాత్రయం।
హస్తయోస్తు ప్రకోష్ఠాంతే। మణిబంధేం గుళిత్రయం।
కంఠమూలేంగుళిద్వంద్వం। నాసామూలేంగుళాధికం।
స్థానాన్యేతానినాడినాం। తేషుప్రాణోవ్యవస్థితః

తా॥ పాదాశ్రితనాడులు. గుల్ఫప్రదేశమునక్రిందుగా మూడంగుళముల స్థానములోను. హస్తాశ్రితనాడులు ప్రకోష్ఠాంతమునందు. మణికట్టుకు క్రిందుగా. మూడంగుళముల స్థానములోను. కంఠమూలాశ్రితనాడులు. యిరుపార్శ్వములయందు. రెండంగుళముల స్థానములలోను. నాసామూలాశ్రితనాడులు. ఏకాంగుళస్థానములోను, ప్రాణవాయువు లాశ్రయించి యుండును.



### నాడిగతవాత సంచారకృత్యము.

శ్లో॥ స్పర్శనాత్పీడనోద్ఘాతా। చ్ఛేదనాన్మర్దనాదపి।
తాసుప్రాణస్య సంచారం। ప్రయత్నేనవిశోధయేత్॥

తా॥ స్పర్శించుట. పిసుకుట. మెటికలువిరుచుట. మర్దించుట వీనిచే నాడులయందలి ప్రాణవాయువును బాగుగా సంచరించునటుల జేయవలయును.

శ్లో॥ అజీర్ణమామదోషంచ। జ్వరస్యాగమనంక్షుధాం।
వాతపిత్తకఫాన్దుష్టాన్। హస్తనాడీనిదర్శయేత్॥

తా॥ అజీర్ణము. ఆమదోషము. జ్వరాగమనము. ఆకలి. దుష్టమైన వాతపిత్తశ్లేష్మములు. వీనిని హస్తనాడులవలన తెలియవలయు.

### పాదనాడీపరీక్షా.

శ్లో॥ జీవితంలాఘవంస్వాస్థ్యం। జ్వరస్యచవిమోచనం।
యత్తుస్థానంనముచ్యేత। పాదనాడీంనిదర్శయేత్॥

తా॥ ఆయువు. శరీరలఘుత్వము. శరీరస్వస్థత. జ్వరవిమోచనము. వీనినెఱుగుటకై పాదగతనాడీస్థానమును తప్పకపరీక్షింపవలయు

### కంఠనాడీపరీక్షా.

శ్లో॥ ఆగంతుకజ్వరం తృష్ణామాయాసం మైథునంక్లమం।
భయంశోకంచకోపంచ। కంఠనాడీనిదర్శయేత్॥

తా॥ ఆగంతుకజ్వరము. దప్పి. ఆయాసము. మైధునము. బడలిక. భయము శోకము. కోపము. వీనిని కంఠనాడీవలన తెలియవలయును

నాసానాడీపరీక్షా.

శ్లో॥ మరణం జీవితంకామం। నేత్రరోగం శిరోవ్యథాం।
శ్రావణాన్ముఖ జాన్రోగా। నాసానాడీనిదర్శయేత్॥

తా॥ మరణము. జీవితము. కామము. నేత్రరోగము. శిరోరోగము. కర్ణరోగము. ముఖరోగము. వీనిని నాసానాడీవలన తెలియ వలయు.

వాతనాడీలక్షణము.

శ్లో॥ వాతనాడీవక్రగతిర్జ్ఞే కలావ్రుకసర్పవత్।
బాలస్యడోలాభావేనజలూకా యాగతిర్భవేత్॥

తా॥ వాతనాడి. కప్పవలెను. లావ్రుకపిట్టవలెను. పామువలెను. ఊగుచుండెడి పిల్లకాయలతొట్లవలెను. జలగవలెను. వక్రముగను నడచును.

పైత్యనాడీలక్షణము.

శ్లో॥ చపలాపిత్తనాడీచ। గచ్ఛేన్మాయూరబర్హావత్।
మరాళస్యేవగచ్ఛంతీ। తథాకాపోతకీగతిః॥

తా॥ పైత్యనాడీ. నేమలిపింఛమువలెను. హంసవలెను. పావురపిట్టవలెను. చపలముగను నడుచును.

శ్లేష్మనాడీలక్షణము.

శ్లో॥ కఫఃస్థిరగతిఃప్రోక్తః। కుక్కుటస్యగతిర్యథా।
పారావతస్యచటకో। నాడిటిట్టిభగామినీ॥

తా॥ శ్లేష్మనాడి. కోడివలెను. పావురపిట్టవలెను. ఊరపిచ్చుక



వలెను. లకుముకిపిట్టవలెను. మందముగను నడచును.

వాతపిత్తనాడీలక్షణము.

శ్లో॥ భవేత్సర్పగతిర్నాడీ। మరాళస్యగతిర్భవేత్।
వాతపిత్తద్వయోద్భూతాం। ప్రవదంతివిచక్షణాః॥

తా॥ వాతపిత్తరోగంబున. సర్పగమనము. హంసవలెను. నడచు చుండును.

వాతశ్లేష్మ నాడీలక్షణము.

శ్లో॥ భుజగాదిగతింనాడీం। కుక్కుటస్యగతింతథా।
వాతశ్లేష్మసముద్భూతాం। ప్రవదంతిభిషగ్వరాః॥

తా॥ వాతశ్లేరోగమున నాడి. సర్పము. కోడి. వీటివలె నడచునని వైద్యవేత్తలు. వచించెదరు.

పిత్తశ్లేష్మనాడీలక్షణము.

శ్లో॥ మరాళాదిగతింనాడీం। కుక్కుటస్యగతింతథా।
పిత్తశ్లేష్మసముద్భూతాం। ప్రాహుర్వైద్యవిశారదాః।

తా॥ పిత్తశ్లేష్మరోగమున నాడిహంసవలెను. కోడివలెను నడుచునని వైద్యవేత్తలు వచించెదరు.

సన్నిపాతనాడీ లక్షణము.

శ్లో॥ మందంమందం శిథిలశిథిలం వ్యాకులంవ్యాకులంవా।
స్థిత్వాస్థిత్వా వహతిధమనీ యాతినాశంచసూక్ష్మా।
నిత్యంస్కంధే స్ఫురతి పునరప్యంగుళీ స్సంస్పృశేద్వా।
భావైరేవం బహువిధతరై స్సన్నిపాతేత్వసాధ్యా॥

తా॥ సన్నిపాతమునందు నాడి. కడుమందముగ. కడువ్యాకులముగ. నిలిచి నిలిచియు. కడుసూక్ష్మముగ. పలుమాఱు.

భుజములపై స్థిరముగ నడచుచు. నంతలోనే. అంగుళిస్థానముజేరి. యనేకరీతుల నడచుటయేగాక నాశనమును జెందినటుల గూడ దృశ్యంబగును.

### అసాధ్యనాడీ లక్షణము.

శ్లో॥ యాత్యుత్కటా స్థిరోత్యంతం। యాత్యేవంమందగామినీ।
యాచసూక్ష్మాచ వక్రాచ। తామసాధ్యాంచ నిర్దిశేత్॥

తా॥ ఏనాడి. దోషములమీద హెచ్చుగా. కడుస్థిరముగా. కడు మందముగా. సూక్ష్మముగా. వక్రముగా నడచుచుండునో అట్టినాడి. అసాధ్యంబని తెలియవలయును.

### మృత్యునాడీలక్షణము.

శ్లో॥ వ్యాకులా శిథిలామందా। స్థిత్వాస్థిత్వాప్రయాతియా।
స్థానంక్రమేణముం చంతీనాడీ మరణశంసినీ॥

తా॥ ఏనాడివ్యాకులముగా. శిథిలముగా. మందముగా నిలిచి నిలిచియు క్రమముగా స్థానమును. విడనాడి నడచుచుండునో. ఆనాడి మరణసూచక నాడియని తెలియవలయును.

### శుభనాడీ లక్షణము.

శ్లో॥ సువ్యక్తతానిర్మలత్వం। స్వస్థానస్థితిరేవచ।
అచంచలమమందత్వం। సర్వాసాంలక్షణంశుభం॥

తా॥ సర్వనాడులు విశదముగ. నిర్మలముగ. స్వస్థానమునందు స్థిరముగ. చంచలరహితముగ. మందవిహీనముగ నుండిన. శుభలక్షణములని తెలియవలయును.

### నాడీపరీక్షా నిషేధకాలము.

శ్లో॥ వ్యాయామతృష్ణాతపపీడితస్యబుభుక్షితో భుక్తవతోహిజంతోః।



అభ్యంజనస్నానవధూపభోగ క్రియాసునాడీ నవిబోధనీయా॥

తా॥ వ్యాయామము। దప్పి, ఎండ, వీనిచే పీడింపబడిన వానికిని. భుజించినవానికిని. అభ్యంజనము జేసుకొనినవానికిని. స్నానముజేసినవానికిని. స్త్రీసంభోగముజేసినవానికిని. నాడిబాగుగా కనుపించదు. కావున. నట్టిసమయములందు. నాడిపరీక్షజేయగూడదు.

### నాడీజ్ఞానప్రాప్తిలక్షణము.

శ్లో॥ సద్గురో రుపదేశాచ్చ। దేవతానాం ప్రసాదతః
నాడీపరిచయోలోకే। ప్రాయఃపుణ్యేనజాయతే॥

తా॥ మఱియు, పైనాడీజ్ఞానము, పూర్వజన్మతపః ఫలంబుచేతను. సద్గురూపదేశముచేతను దేవతాప్రసాదముచేతను లభించును.

### నేత్రపరీక్షాలక్షణము.

శ్లో॥ తతోనేత్రపరీక్షాచ। వక్ష్యతేశాస్త్రనిశ్చితా।
కించిచ్చ్యానంశ్యామవర్ణం। తోయంస్రవతిమారుతే।
పీతంలోహితవర్ణంచ। లోచనంపిత్తరోగతః।
మలపూర్ణంక్వచిన్నేత్రం। పాండురంశ్లేష్మకోపరం।
హారిద్రారక్తభనేత్రే। హ్యాధవాసన్నిపాతికే।
అథవాపీతవర్ణేచ। కామిలాయాంవిశేషతః॥

తా॥ వాతరోగికి నేత్రములు నల్లగాగాని. కొంచెము ఉబ్బగాగాని. నీరుకారుచుగాని. ఉండును. పైత్యరోగికి నేత్రములు. పచ్చగాగాని. ఎఱ్ఱగాగాని ఉండును. శ్లేష్మరోగికినేత్రములు. పుసికలవిగను. పాండువర్ణముగగాని. ఉండును. సన్నిపాతరోగికి. నేత్రములు పచ్చగాను. ఎఱ్ఱగానునుండును. కామిలారోగికి. నేత్రములు పచ్చగానుండు.

శ్లో॥ సంక్షిప్తేవిషమేస్తబ్ధే। రక్తేసప్రస్తేచలోచనే।
స్యాతాంవాప్రస్నుతేయస్య। సగతాయుర్నరోధ్రువం॥

మఱియు, నేత్రములు సంకోచముజెందియున్నను. ఒకకన్నె త్తుగను మఱియొకకన్ను లోతుగనుండినను. ఱెప్పపాటు లేకచలనము మానియున్నను. ఎఱ్ఱనినై వ్రేలాడుచున్నను. కన్నీరుగారుచు నెప్పుడు. తడపబడిన వానివలెనున్నను. రోగి జీవింపడని తెలియదగును.

### జిహ్వాపరీక్షా లక్షణము.

శ్లో॥ జిహ్వాపీతాసాస్ఫుటఖరా। స్పష్టంమారుతిలక్షణం।
శ్యామాశోణాభవేత్పిత్తే శ్వేతిజిహ్వాద్రికాకఫే॥
సకంటకాచశుష్కాచ। సన్నిపాతిస్యలక్షణం।
మిశ్రవర్ణాభవేజ్జిహ్వా। ద్వంద్వజేపరికీర్తితా॥

తా॥ నాలుకపగిలి ముల్లుబారి పచ్చగానుండిన వాతరోగమనియు, దద్దివముగలిగి. ఎఱ్ఱగాగాని. నల్లగాగానివుండిన పైత్యరోగమనియు. దద్దివముగలిగి తెల్లగావుండిన. శ్లేష్మరోగమనియు. ముల్లుబారిదద్దివములేక నల్లగావుండిన సన్నిపాతమనియు మిశ్రవర్ణమై యుండిన ద్వంద్వరోగమనియు. తెలియవలయును.

శ్లో॥ కృష్ణాస్తబ్ధావలిప్తావా। జిహ్వాశూనాచయస్యవై।
కర్కశావాభవేద్యస్య। సోచిరాద్విజహాత్యసూన్॥

తా॥ నాలుక నల్లగను. మొద్దుబాఱియు పుండ్లుబడియు. వాచియు. గట్టిగను నుండిన. రోగి మృతిబొందును.

శ్లో॥ శ్యామాజిహ్వా భవేద్యస్య। సవ్యంచాక్షినిమజ్జతి।
ముఖంచజాయతేపూతి। యస్యతంపరివర్జయేత్॥

తా॥ నాలుక నల్లనగుట. ఎడమకన్నులోనికేగుట. నోరుకంపువేసుట. ఇట్టి లక్షణములుగల రోగి జీవింపడు.



### రూపలక్షణము.

శ్లో॥ తతస్స్వరూపం వక్ష్యేచ్చ। శ్యామంభాతిప్రభంజనే।
హారిద్రారక్తవర్ణాభం। గాత్రపైత్యేవిభాతిచ॥
పాండురస్యచవర్ణాభం। స్వరూపంకఫరోగతః।
మిశ్రజంద్వంద్వరోగేతు। వివర్ణంసన్నిపాతికే॥

తా॥ ఇకరూపలక్షణమును వచించెద. శరీరము వాతరోగమునందు నల్లగను. పైత్యరోగమునందు. పచ్చగాగాని. ఎఱ్ఱగాగాని. శ్లేష్మరోగమునందు పాండుర వర్ణముగాను. ద్వంద్వరోగమునందు. మిశ్రవర్ణముగాను. సన్నిపాతమునందు వివర్ణముగా నుండును.

### స్పర్శలక్షణము.

శ్లో॥ అథస్పర్శమిమంవక్ష్యే। కించిదుష్ణంప్రభంజనే।
అత్యుష్ణంపిత్తరోగేతు। హ్యాథవాచాతిశీతలం।
కించిచ్ఛీతంశ్లేష్మరోగే। ద్వంద్వజేచపృథక్పృథక్॥

తా॥ స్పర్శలక్షణమును వచించెద. శరీరము వాతరోగికికించిదుష్ణముగను. పైత్యరోగికి కడుఉష్ణముగగాని. కడుశీతలముగగాని. శ్లేష్మరోగికి. ఒకింతశీతలముగాను ద్వంద్వరోగికి పలురీతులుగాను. ఉండును.

### శబ్దలక్షణం.

శ్లో॥ తతశ్శబ్దగుణంవక్ష్యే। సమశబ్దసమీరణే।
సహాసోల్బణవాక్పిత్తే। శ్లేష్మరోగేచహీనతా।
ద్వంద్వజేమిశ్రితోజ్ఞేయా। భిషక్శాస్త్రవిశారదైః॥

తా॥ ఇక శబ్దలక్షణమును వచించెద. వాతరోగి సమమైన

మాటలు కలవాడుగను. పైత్యరోగి. నవ్వుచు వదరువాడుగను. శ్లేష్మరోగి హీనస్వరము కలవాడగను నుండును. ద్వంద్వరోగి మిశ్రిమాటలు మాటలాడుచుండును.

మూత్రిలక్షణము.

శ్లో॥ వాయోశ్చ పాండురంమూత్రిం। రక్తవర్తంచపైత్తికే।
అథవాపీతవర్ణంచ। కామిలాయాంతథైవచ।
శ్వేతవర్ణంకఫానాంచ। మిశ్రితం ద్వంద్వజంభవేత్॥

తా॥ వాతరోగియొక్క మూత్రిము. పాండురవర్ణముగను. పిత్తరోగియొక్క మూత్రిము. రక్తవర్ణముగను. లేక. పీతవర్ణముగను. కామిలారోగియొక్క మూత్రిము. పచ్చగను. శ్లేష్మరోగియొక్క మూత్రిము తెల్లగను. ద్వంద్వరోగముయొక్క మూత్రిము. మిశ్రివర్ణముగను నుండును.

మూత్రిపరీక్షాక్రిమము.

శ్లో॥ గ్రిహీత్వారోగిణోమూత్రిం। సూర్యాతాపేనిధాపయేత్।
తస్యమధ్యేక్షిపేత్తైలం। తన్మూత్రించపరీక్షయేత్।
యదావికాసమాప్నోతి। తదాసాధ్యంభవిష్యతి।
బిందురూపేణమధ్యస్థం। అసాధ్యంతైలమాదిశేత్॥

తా॥ రోగియొక్క మూత్రిము కుండపెంకులోబట్టి. ఎండలోనుంచి. దానిమధ్యమున. నూనెబొట్టువైచి పరీక్షించిన. వికసించెనేని రోగము సాధ్యమనియు. వికసించిక. బిందు రూపముగనుండిన. రోగం బసాధ్యంబనియు. తెలియవలయును.

శ్లో॥ సర్వదానకలేపాత్రే। ప్రిసాదంగజచామరం।
ఛత్రించతోరణాకారం। తైలబిందుశ్శుభప్రిదం॥



తా॥ పైప్రికారము. రోగిమూత్రిములో వేయబడిన తైలబిందువు. మూత్రిమంతట వికసించినను. లేక. మేడ. ఏనుగు. వింజామర. గొడుగు. తోరణము. వీనిలో దీనియొక్క రూపముజెందినను. రోగము సాధ్యమని తెలియవలయు.

అసాధ్యమూత్రిపరీక్షా.

శ్లో॥ చతుష్పాదంత్రిపాదంచ। ద్విపదంచైవదృశ్యతే।
ఏకపాదంయదాబిందు। ర్మృత్యుదఃకథితోబుధైః।
నరశ్శిరోవిహీనస్తు। గాత్రింస్తంభసమాకృతిః।
పతదూర్ధ్వివిభేదాచ్చ। ధ్రువంమృత్యుః ప్రిజాయతే॥

తా॥ మూత్రిముసందు వేసిన తైలబిందువు. నాలుగు ఖండములుగనేని, లేక 3, 2, 1 ఖండములుగనేని గనుపించినరోగి మృతిజెందునని బుధులు వచించెదరు. మఱియు నాతైలబిందువు శిరోవిహీన నరాకారముగనేని. శరీరాకారముగనేని స్తంభాకారముగనేని గనుపించిన రోగి మృతిజెందునని తెలియవలయు.

శ్లో॥ పక్షికూర్మోవృషస్సింహా। స్సూకరస్సర్పవానరా।
బిడాలోవృశ్చికశ్చైవ। ఛిద్రిత్వేపితథైవచ।
నిమజ్జినాత్తైలబిందు। స్తదామృత్యుర్ధ్రువంభవేత్॥

తా॥ మూత్రిమునందు వేయబడిన తైలబిందువు. పక్షి. తాబేలు. ఆబోతు. సింహము. పంది. సర్పము. వానరము. పిల్లి. తేలు. వీనిలో దేనియొక్కరూపము గలదిగనేని. చిద్రిరూపములు గలదిగనేని. గనుపించినను. లేక లోపమునిగినను. రోగి నిశ్చయముగా మరణించునని, తెలియవలయును.

శ్లో॥ తైలబిందుర్యదామూత్రే। చాలనీలేంద్రిగోపకం।

ప్రేతలోకస్యగమనం ధ్రువంజ్ఞేయంచికిత్సకైః॥

తా॥ మూత్రిమునందు వేయబడిన తైలబిందువు. జల్లెడవలె. లేక. ఇంద్రిగోపపురుగులవలె నుండిన. రోగిమరణించునని వైద్యులెఱుంగ వలయును.

### పురీషలక్షణము.

శ్లో॥ పురీషలక్షణంవక్ష్యే। పవమానేచబద్ధవిట్।
అథవాశ్యామలావిట్స్యాత్। పిత్తేహారిద్రిరక్తకం।
రక్తవర్ణంక్వచిత్ప్రోక్తం। మలంస్వేదకఫోద్భవం।
ఆమంవాశ్లేష్మజేశ్వేతం। మిశ్రితంద్వంద్వజేభవేత్॥

తా॥ వాతరోగికి మలముబద్ధగించిగాని, నల్లగాగాని ఉండును పైత్యరోగి మలము. పచ్చగాగాని. ఎఱ్ఱగాగాని. యుండును. శ్లేష్మరోగికి మలము. తెల్లగగాని. లేక బంకగగాని. నురుగుకట్టిగాని. యుండును. ద్వంద్వరోగికి. మలము. మిశ్రివర్ణముగలిగి యుండును.

### మారకోపద్రివములు.

శ్లో॥ జ్వరస్తీక్ష్ణోథవా శీతమథవాల్పజ్వరోపివా।
నేత్రాంతౌరక్తరహితౌ। పాణీపాదనఖాస్తథా।
నేత్రేకాంతివిహీనేచ। నశ్రుతౌసాగరధ్వనిః।
స్వేదహీనజ్వరశ్చైవ। హ్యథవాస్వేదఉత్కటః।
ముఖేకాంతిస్తతోహీనే। నేత్రేభుగ్నేథవాకృశే।
నాభిహృన్నాసికాపాద। పాణిశైత్యంశిరోవ్యథా।
ఊర్ధ్వశ్వాసోధనుర్వాతో। హిక్కాసర్వాంగకంపనమ్।
శిరఃకంపోప్యపస్మారః। కఫఃకంఠసమాగతః
గంధస్వాదంనజానాతి। మలంకపిలవర్ణకమ్।



శిథిలాచపలాచైవ। నాడీకుటిలసూత్రికా॥
ఆదౌపిత్తగతిర్నాడీ। తతోవాతగతిర్భవేత్।
తతశ్శ్లేష్మగతిర్నాడీ। చక్రివద్భ్రమతేముహుః।
మందనాడీభవేద్యస్య। హ్యసాధ్యంభవతిధ్రువం।
సరోగీనిధనంయాతి। విజ్ఞేయంవైద్యపారగైః॥

తా॥ అతితీవ్రజ్వరము లేకశరీరమునకు శీతలము లేక స్వల్పజ్వరము నేత్రాంతములు రెప్పలు పాదములు హస్తములు నఖములు వీనియందు రక్తములేకుండ నేత్రములు కాంతివిహీనములై యుండుట చెవులలో సముద్రపుధ్వని వినరాకుండుట చెమటలేనిజ్వరము లేక అరనిచెమట ముఖమున కాంతిలేకుండుట నేత్రములు క్రుంగియుండుట నేత్రములుకృశించి సూక్ష్మములై యుండుట బొడ్డు హృదయము నాసిక కాళ్లు చేతులు కడుచల్లనై యుండుట కడుతీవ్రమైన శిరోరోగము ఎగవూపిరి ధనుర్వాతము ఎక్కిళ్లు శరీరమంతయు వణుకు తలవణుకు అపస్మారము కుత్తికలో శ్లేష్మము అడ్డుపడుట పరిమళద్రవ్యము వాసననాసికకు తెలియకుండుట మలము కపిలవర్ణముగ వెడలుట నాడి మూడు వ్రేళ్లక్రిందట ఖండఖండములుగనేని లేక చపలముగనేని లేక కుటిలమై వేగముగ నడచుచు వాతపిత్తశ్లేష్మనాడులు మూడుగలిసి తంతివలె నేకముగ నడుచుట నాడిముందుగా పిత్తగతి వెనుక వాతగతి దాని వెనుక శ్లేష్మగతిగలదై నడచుట పలుమారు చక్రమువలె దిరుగుట మందగతిగా నడచుట యీగుణములు సర్వరోగములయందును మారక లక్షణములని తెలియవలయును.

శ్లో॥ హీనస్వరోగుదభ్రంశః। కాసశ్వాససమాకులః।
హృదిశోథోభవేత్తస్య। కుక్షిశూలోనజీవతి॥

## శుభలక్షణములు

శ్లో॥ భిషగ్భేషజయోస్సమ్యగ్విశ్వాసస్త్వంగకేశుచిః।
నిద్రాసౌఖ్యం ప్రీతిహర్షం। శరీరంసోద్యమంభవేత్।
ఇంద్రియాణిప్రసన్నాని। సరోగీ నైవనశ్యతి।
సౌమ్యదృష్టిర్భవేద్యస్య। శ్రోత్రేవక్త్రేచస్వచ్ఛతా।
పాణిపాదం భవేదుష్ణం। జిహ్వాయస్యచకోమలా।
స్వేదహీనోజ్వరోయస్య। కాసశ్వాసోనవర్తతే।
కంఠోపికఫహీనస్తు। సరోగీనైవనశ్యతి।
చైతన్యం సకలం యస్య। గంధస్వాద స్ఫుటంభవేత్।
స్వరపూరితకంఠస్తు। సజీవతినసంశయః।
ఏతానివిపరీతాని। యస్యస్యుర్నసజీవతి॥

తా॥ వైద్యునియందు ఔషధమునందు శ్రద్ధ, శరీరశుచి, సుఖముగా నిద్రబట్టుట, వస్తువులయందు ఆసక్తి, సంతోషము, కార్యములందు ప్రవృత్తి, పంచేంద్రియములకు పటుత్వము ఈలక్షణములు గల రోగి జీవించునని తెలియవలయు. మఱియు సౌమ్యదృష్టి, చెవులు బాగుగా వినుపించుట, నోరు దోషరహితమై నిర్మలముగ నుండుట, కాళ్లు చేతులు ఉష్ణముగనుండుట, నాలుకమృదువై చిరివయుక్తముగ నుండుట, బంక చెమట లేకుండెడి జ్వరము, కాసశ్వాసలు లేకుండుట కుత్తికలో తెమడ లేకుండుట సర్వాంగములయందు ఎఱుక గలిగియుండుట, ముక్కున పరిమళద్రవ్యములు వాసన తెలియవచ్చుట, కంఠస్వరము చెడక బాగుగ నుండుట, ఈలక్షణములు గలిగి నాడి స్వస్థగతిగా నడచుచుండిన ఆరోగి నిశ్చయముగా జీవించును. మఱియు వీనికి విపరీతలక్షణములు గలిగియుండిన ఆరోగి మృత్యువుపొందునని తెలియవలయును.



## దూతలక్షణరోగసాధ్యాసాధ్యములు

శ్లో॥ పూర్వత్రపశ్చాన్నైరృత్యా। ముత్తరస్యాంతథాదిశి।
భాషతేదూతకేయత్ర। శుభంభవతినిశ్చయం॥

తా॥ రోగివద్దనుండి వచ్చిన దూత వైద్యునికి తూర్పుభాగమునందేని, నిరృతిభాగమునందేని, ఉత్తరభాగమునందేని నిలువబడి, వైద్యుని బిలిచిన ఆరోగి జీవించునని తెలియవలయు.

శ్లో॥ యామ్యేచాగ్నేవాయవ్యే। ష్వైశాన్యే యది సంస్థితః।
దూతోపిభాషతేజ్ఞేయ। మశుభంనిశ్చితంతథా॥

తా॥ రోగివద్దనుంచి వచ్చిన దూత వైద్యునికి దక్షిణభాగమునందేని ఆగ్నేయభాగమునందేని వాయవ్యభాగమునందేని ఈశాన్యభాగమునందేని నిలువబడి వైద్యునితో మాట్లాడిన రోగి మరణమునొందును.

జోగినేని వెంకటాఖ్య కృత వైద్య శిరోమణౌ రోగ
నిదాన సాధ్యాసాధ్య లక్షణ
స్సమాప్తః.

# వైద్యశిరోమణి.

## ఆహికజ్వరచికిత్సా—పాశుపతాస్త్రరసము.

శ్లో॥ ద్విభాగం శ్వేతపాషాణం। రసం నేపాళమ్లేచ్ఛకం।
ప్రత్యేకమేకభాగంతు। ఖల్వమధ్యే వినిక్షిపేత్।
కృష్ణధత్తూరతోయేన। మర్దితం యామమాత్రకం।
ముద్గపరిమాణమాత్రేణ। తార్ద్రకంచానుపానకం।
పాశుపతాస్త్రనామాయం। సర్వాహికజ్వరంహరేత్॥

తా॥ శుద్ధిజేసిన ఉల్లిపాషాణము 2 భాగములు, శుద్ధిజేసినకఫరి శుద్ధిజేసిన నేపాళములు, శుద్ధిజేసిన ఇంగిలీకము, ఇవి దినుసునకొక్కొక భాగము, వీనిని ఖల్వములోనుంచి, ఒకఝాము నల్లఉమ్మెత్తాకు రసముతో మర్దించి పెసరగింజ లంతేసి మాత్రిలు జేసి, పూటకు ఒకమాత్ర అల్లపురసముతో సేవించిన ఏకాహికి ద్వ్యాహిక త్ర్యాహిక చాతుర్థిక జ్వరము లన్నియు నివర్తించును.

## శీతాంకుశరసము.

శ్లో॥ తుత్థంటంకణసూతఖర్పరవిషంస్యాద్గంధకం తాళకం సర్వం ఖల్వ
తలేవిమర్ద్య ఘటికాంతత్కారవల్లీరసైః।
గుంజైకా గుటికాసు శర్కరయుతా సజ్జీరకేనాథవా।
ఏకద్విత్రిచతుర్థశీతాహరణః శీతాంకుశో నామతః॥

తా॥ శుద్ధిజేసిన మైలతుత్థము పొంగించిన వెలిగారము, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన కఫరి, శుద్ధిజేసిన నాభి, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన తాళకము, వీనిని సమభాగములుగ ఖల్వములో నునుచి, కాకరాకురసముతో నొకఘడియ బాగుగ మర్దించి, గురి



వింద గింజలవలె మాత్రిలుజేసి పూటకొకటి పంచదారతోగాని, జీలకర్ర రసముతోగాని సేవించిన ఏకాహికి ద్వ్యాహిక, త్ర్యాహిక, చాతుర్థిక, శీతజ్వరములన్నియు నివర్తించును. ఇది శీతాంకుశరసము.

## నారసింహరసము.

శ్లో॥ జైపాలగంధం విషపారదంతు తుల్యంకుమారీస్వరసేనమర్ద్యం।
అస్యద్విగుంజా హిసితోదకేనఖ్యాతో నృసింహేత్యమృతప్రసిద్ధః।
దాతవ్యఏషోహనిపంచమేవాషష్ఠేథవాసప్తమ ఏవవాపి।
జాతేవిరేకేవిగతజ్వరస్స్యాత్పటోలముద్గాన్ననిషేవణేన॥

తా॥ శుద్ధిజేసిన నేపాళములు, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన వసనాభి వీనిని సమభాగములుగ కలుబంద రసముతో మర్దించి రెండు గురివిందగింజల ప్రమాణమును పంచదార నీళ్ళతో సేవించిన ఒక విరేచనమై సర్వజ్వరములు హరించును. దీనిని జ్వరము కనుపించిన 5 లేక 6 లేక 7 యీ దినములయందు నిప్పించవలయు. పొట్లకాయ, పెసరయన్నము, వీనిని పథ్యముగ గ్రహించవలయు.

## రాజచండీశ్వరరసము.

శ్లో॥ రసం గంధం విషం శుల్బం। వహ్నినీరేణ మర్దయేత్।
గుంజాప్రమాణకంచైవ। దత్తంహంతిక్షణేజ్వరం।
తైలాభ్యంగంజలస్నానం। తృష్ణార్తేతక్రసేవనం।
గాత్రే చందనలేపంతు। సుఖం తాంబూలచర్వణం।
ఇక్షుపానంచ పానీయం। దైహానివివిధానిచ।
రాజచండీశ్వరోనామ్నా। రసానాముత్తమోత్తమః॥

తా॥ శుద్ధిజేసినరసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన వస

నాభి, తామ్రభస్మము, వీనిని సమభాగములుగ చిత్రమూలరసము తో మర్దించి గురివిందగింజలంతేసి మాత్రలు జేసి, అల్లపురసము తో సేవించిన జ్వరము తక్షణమున హరించును. మఱియు తైలాభ్యంగనము, శీతోదకస్నానము, శ్రీగంధలేపనము, దప్పిగలిగిన మజ్జిగను సేవించుట, తాంబూలసేవనము, చెఱకురసము పానము జేయుట, ఇతరదేహోపచారములు నాచరింపవలయు. ఇది రాజచండేశ్వరరసము. ఇది మిగుల శ్రేష్ఠమైనది.

—♦ తరుణార్కరసము. ♦—

శ్లో॥ గంధకం టంకణంచాభ్రం। నాభిదత్తూరబీజకం।
కృష్ణసర్పస్యగరళం। రక్తచందనవంగకం।
ఏతానిసమభాగాని। సర్వత్రిసమహింగుళం।
మాతులంగరసైర్మర్ద్యం। త్రిదినంచమహామృదు।
వటికాః సర్షమాత్రేణ। హ్యనుపానవిశేషతః।
తరుణార్కరసోఖ్యాత। స్సర్వజ్వరనివారణః॥

తా॥ శుద్ధిజేసిన గంధకము, వెలిగారము, అభ్రకభస్మము, శుద్ధిజేసిననాభి, శుద్ధిజేసిన ఉమ్మెత్త విత్తులు, నల్ల త్రాచు విషము, రక్తచందనము, వంగభస్మము, ఇవి సమభాగములు. వీనికన్నిటికి సమముశుద్ధిజేసిన ఇంగిలీకము, ఇట్లు వీని నన్నిటిని మాదీఫలరసముచే బాగుగ మూడుదినములు మర్దించి ఆవగింజ లంతేసి మాత్రలుజేసి అనుపానవిశేషములచే నిచ్చిన సర్వజ్వరములు హరించును. ఇది తరుణార్కరసమనబడు.

—♦ జ్వరాంకుశరసము. ♦—

శ్లో॥ శుద్ధసూతంతథాగంధం। బీజంకనకసంభవం।



మహాకామధంటంకణంచ। హరితాళంతథావిషం।
భృంగరాజాంభసాసర్వం। మర్దయిత్వావటీంచరేత్।
గుంజాప్రమాణంఖాదేత్తాం। యథాదోషానుపానతః
ఏషజ్వరాంకుశోనామ్నా। విషమజ్వరనాశనః।
జ్వరాతిసారనాశశ్చ। సద్యోజ్వరనివారణః॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము శుద్ధిజేసినగంధకము శుద్ధిజేసిన ఉమ్మెత్తవిత్తులు శొంఠి వెలిగారము శుద్ధిజేసిన తాళకము శుద్ధిజేసిన నాభి వీనిని సమభాగములుగ గుంటగలిజేరు రసమున మర్దించి గుంజ ప్రమాణము మాత్రలుజేసి అనుపానవిశేషములతో సేవించిన విషజ్వరములు జ్వరాతిసారములు మందాగ్ని శీఘ్రముగ హరించును.

—♦ ప్రతాపమార్తాండరసము. ♦—

శ్లో॥ విషహింగులజైపాల। టంకణంక్రమమర్దితం।
రసఃప్రతాపమార్తాండః। సద్యోజ్వరవినాశనః॥

తా॥ శుద్ధిజేసిననాభి శుద్ధిజేసిన ఇంగిలీకము శుద్ధిజేసిన వెలిగారము శుద్ధిజేసిన నేపాళములు వీనిని సమభాగములుగ నిమ్మపండ్లరసముచే మర్దించి, అనుపానయుక్తముగ సేవించిన తక్షణమున సర్వజ్వరములు హరించును.

—♦ సన్నిపాతజ్వరచికిత్స—ఆనందభైరవ రసము. ♦—

శ్లో॥ హింగుళంచవిషంవ్యోషం। మరిచంటంకణంకణాః।
మాతులుంగరసైర్మద్యం। రసమానందభైరవం।
కాసశ్వాసక్షయేగుల్మే। ప్రమేహేవిషమజ్వరే।
తృష్ణాయాంగ్రహణీరోగే। హ్యజీర్ణేసన్నిపాతికే।
గుంజైకంతుప్రదాతవ్యం। రసమానందభైరవం॥

తా॥ శుద్ధిజేసిన ఇంగిలీకము శుద్ధిజేసిననాభి త్రికటుకములు మిరియాలు శుద్ధిజేసిన వెలిగారము పిప్పళ్లు వీనిని సమభాగములుగ ఖల్వములోనునుచి మాదీఫలరసముచే నాలుగుఝాములు బాగుగా మర్దించి గురుగింజలంతేసి మాత్రలుజేసి యందొకదానిని అల్లపురసముతో సేవించిన కాసశ్వాసములు క్షయలు గుల్మములు ప్రమేహములు విషమజ్వరములు దప్పి గ్రహణిరోగము అజీర్ణము పదమూడు సన్నిపాతములు సప్తవిధదోషములు హరించు ఇది ఆనందభైరవరసము.

—♦ సన్నిపాతాది రోగములకు శీతాంశురసము. ♦—

శ్లో॥ కుసటీశుద్ధతాళంచ। తద్యుగ్మంవ్యోషకంభవేత్।
మర్దయేన్నింబనీరేణ। గుంజాయుగ్మంతుసేవయేత్।
అనుపానంమధుపథ్యా। వృష్ణవారితథార్ద్రకం।
శీతజ్వరంసన్నిపాతం। కామిలాపంచగుల్మకే।
సర్వంశ్వాసంచకాసంచ। హ్యుదరేపూర్వరోగజిత్।
సన్నిపాతంతథాచర్ది। మశీతివాతపైత్తకే।
శూలంశూకాజీర్ణశూలం। నాభాకుక్షౌచవిద్రధిం।
ఆధ్మానానాహవిష్టంభం। తాపంసర్వాంగదాహకం।
జంగమస్థావరవిషం। హిక్కాందీప్తేశ్చకారణం।
శోధంచభ్రమమూర్ఛాంచ। తిమిరంచానువిధ్యతి।
మర్దితంనింబతోయేన। లేపితంగజచర్మకం।
విసర్పిమండలేచైవ। తుషాచర్మవ్యపోహతి।
సేవితంలేపితంకుర్యా। చ్ఛేదితంగ్రంధిమర్బుదం।
లేపితందంతరోగాంశ్చ। జిహ్వానేత్రరుజస్తథా।
అర్కపత్రరసైఃకర్ణే। కర్ణరోగస్యనాశనం।



నిర్గుండీమిశ్రితంనస్య। మపస్మారంశిరోరుజాం।
అంజనంస్పర్శమాత్రించ। నేత్రరోగవినాశనం।
మాషంచసన్నిపాతానాం। కామిలాజ్వరశీతకే।
ధనుర్వాతంతథాభూతం। శేషరోగేచకాకథా।
భాషితంరేవణేనైవ। రసంశీతాంశునామకమ్॥

తా॥ శుద్ధిజేసి రక్తమణిశిల ఒకపాలు శుద్ధిజేసిన తాళకము ఒకపాలు త్రికటుకములు రెంటిభాగములు వీనిని ఖల్వములోనునుచి వేపచెక్కరసముతో బాగుగమర్దించి రెండుగురిగింజలంతేసి మాత్రలుజేసి యందొకదానిని తేనె కరక్కాయచూర్ణము ఉష్ణోదకము అల్లపురసము వీనియనుపానముతోడ సేవించిన శీతజ్వరములు సన్నిపాతపాండువు కామిల అయిదు గుల్మములు సమస్తకాసశ్వాసలు ఉదరరోగ పూర్వరూపములు సన్నిపాతములు వాంతి ఎనుబదివాతములు నలుబది పిత్తరోగములు శూల శూకరోగము పరిణామశూల నాభికుక్షుల యందు జనించెడు బల్లలు కడుపుబ్బరము ఆనాహవాతము విష్టంభము తాపము సర్వాంగదాహము స్థావరజంగమవిషములు ఎక్కిళ్లు అగ్ని మాంద్యము శోఫ భ్రమ మూర్ఛ తిమిరరోగము హరించును మఱియు దీనిని వేపాకురసముతో చాదలేపనముజేసిన గజచర్మము విసర్పి మండలకుష్ఠము శరీరమున పొట్టువలె చర్మమూడిన రోగముహరించు మఱియు గ్రంధులు అర్బుదము వీనియందు కత్తివాట్లువేసి వేపరసము తోనూరి లేపనముజేయుటయేగాక దానిసేవనుగూడ జేయుచుండిన గ్రంధులు అర్బుదము హరించు మఱియు వేపరసముతోనూరి దంత రోగములయందు లేపనముజేసిన దంతరోగములు జిహ్వారోగములు నేత్రరోగములు హరించు జిల్లేడాకురసముతోనూరి చెవిలోబోసిన

కర్ణరోగములు వావిలాకురసముతో నూరి నస్యముజేసిన అపస్మారము శిరోరోగములు నిమ్మపండ్లు రసముతో నూరి ఆవగింజంత కన్నుల యందు కలికముచేసిన నేత్రరోగములు మాషప్రమాణము అల్లపు రసముతో నొసంగిన పదమూడు సన్నిపాతములు సప్తవిధదోషములు కామిలలు శీతజ్వరములు ధనుర్వాతము భూతచేష్టలు హరించును ఇట్టి ప్రబలరోగములనే హరింపజేయుచుండగా తక్కిన రోగములగు రించి వచింపనేల ఇది రేవణసిద్ధునిచే జెప్పబడిన శీతాంశురసము.

## —♦ సన్నిపాతభైరవము. ♦—

శ్లో॥ తాళకంగంధకంసూతం। వత్సనాభంత్రిభిస్సమం।
శిలాచటంకణంచైవ। సర్వత్రిసమహింగుళం।
మర్దితంచిత్రజంబీరే। గార్ద్రకేసదింత్రియమ్।
అనుపానవిశేషేణ। సన్నిపాతకభైరవం।
త్రిదోషంచాతిసారంచ। కఫపాండుమరోచకం।
కుక్షిశూలముదావర్తం। సన్నిపాతనికృంతనం॥

తా॥ శుద్ధిజేసినతాళకము శుద్ధిజేసి గంధకము శుద్ధిజేసినపాద రసము ఇవిసమభాగములు శుద్ధిజేసిననాభి యీమూడింటికి సమము శుద్ధిజేసిన మణిశిల వెలిగారము ఇవి ప్రత్యేకము నాభితో సమములు శుద్ధిజేసిన ఇంగిలీకము అన్నిటితో సమము వీనిని చిత్రమూలరసము చేతను అల్లపురసముచేతను నిమ్మకాయల రసముచేతను మూడు దినములు మర్దించి మాషప్రమాణము అనుపానవిశేషములతో సేవించిన త్రిదోషాతిసారములు కఫపాండువు అరోచకము కుక్షిశూల ఉదావర్తము సన్నిపాతములు హరించు ఇది సన్నిపాతభైరవము.

ఇతిసన్నిపాతరోగచికిత్సా.



## —♦ క్షయరోగచికిత్సా—కుముదేశ్వరరసము. ♦—

శ్లో॥ పారదంశోధితం గంధమభ్రకంచ సమంసమం।
తదర్ధందరదం విద్యాత్తదర్ధాంచ మనశ్శిలాం।
సర్వార్ధకం మృతలోహంచ। ఖల్వమధ్యేవినిక్షిపేత్।
ద్విసప్తభావనాదేయాః। శతావర్యారసేనచ।
తతస్సిద్ధోభవత్యేష। కుముదేశ్వరసంజ్ఞకః।
సితయామరిచేనాథ। గుంజాద్విత్రిప్రమాణతః।
భక్షయేత్ప్రాతరుత్థాయపూజయిత్వేష్టదేవతాం।
యక్ష్మాణముగ్రంహంత్యేవ। వాతపిత్తకఫామయాన్।
జ్వరాదీనాఖిలరోగాన్ యథాదైత్యాన్ జనార్దనః॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, అభ్రక భస్మము, ఇవి సమములు. ఇంగిలీకము పాదరసములో సగము. ఇంగిలీకములో సగము. శుద్ధిజేసిన మణిశిల మొత్తమన్నిటిలో సగము. లోహభస్మము వీనినన్నిటిని ఖల్వములో నుంచి, పిల్లితేగల రసముతో 14 లగు పర్యాయములు భావనజేసిన ఔషధము సిద్ధంబగు, మఱియు దీనిని రెండు గురిగింజ లంతగాని, మూడు గురిగింజలంతగాని మిరియముల చూర్ణముతోగాని, లేక పంచదారతోగాని, ఇష్టదైవమును పూజించి ప్రాతఃకాలమున సేవింపుచుండిన వాతపిత్తకఫముల వలన బుట్టిన క్షయలు, జ్వరములు, సర్వరోగములు హరించును. మఱియు దీనిని నిత్యము సేవించుచుండిన వలీఫలితములు గూడ హరించును.

## —♦ రసేంద్ర గుటిక. ♦—

శ్లో॥ కర్షం శుద్ధరసేంద్రస్య। స్వరసేన జయార్ద్రయోః।
శిలాయాంఖల్లయేత్త్వా। ద్యావత్పిండం ఘనంతతః।

జలకణ్ణా కాకమాచీ। రసాభ్యాంభావయేత్పునః।
సౌగంధికపలం భృంగ। స్వరసేనవిభావితం।
చూర్ణితం రససంయుక్తం। అజాక్షీరపలద్వయే।
ఖల్లితం ఘనపిండంతు। గుడీంస్విన్నకిలాయవత్।
కృత్వాదౌశివమభ్యర్చ్య। ద్విజాతీనపరితోష్యచ।
జీర్ణాన్నే భక్షయేదేకాం। క్షీరమాంసరసాశినః।
సర్వరూపంక్షయంశ్వాసం। రక్తపిత్తమరోచకం।
అపివైద్యశతైస్త్యక్తమమ్లపిత్తం నియచ్ఛతి॥

తా॥ విధులు ననుసరించి సప్తశుద్ధులు గావింపబడిన పరిశుద్ధమైన పాదరసము ఒకకర్షము గ్రహించి ఖల్వమున వైచి తక్కెడ ఆకురసముతో అల్లపురసముతో పాదరసము ముద్ద యగువరకునూరి చాగమట్ట రసమునం దేడు మారులును కాచి యాకురసమునం దేడుమారులున్న భావనచేసి, శాస్త్రీయముగ అష్టశుద్ధులు చేసిన గంధకమును, పలపరిమాణము గ్రహించి దానిని గుంటగలగర రసమునందు భావనజేసి చూర్ణించి, పై రసముతో జేర్చి బాగుగా మేకపాలతో మర్దించి చిన్నచిన్నమాత్రలుజేసి, పాలు అనుపానముతో భుజించిన యాహారము జీర్ణదశకు వచ్చునప్పుడు సేవించినయెడల అసాధ్యలక్షణములతో గూడి నూరుమందివైద్యులు అసాధ్యమని విడిచిపెట్టినట్టి క్షయరోగము తప్పక నివారించును. దీనిని సేవించునపుడు పాలు మాంసము మున్నగు హారములను భుజించుచుండవలయును.

—♦ వాసావలేహః. ♦—

శ్లో॥ వాసకస్వరసప్రస్థో। మాక్షికాశ్వేతశర్కరా।
పిప్పలీ ద్విపలందత్వా। సర్పిషశ్చపచేచ్ఛనైః।



లేహీభూతేతతఃపశ్చా। చ్ఛీతేక్షౌద్రపలాష్టకం।
దత్వావతారయేద్వైద్యో। మాత్రయాలేహఉత్తమః।
నిహంతిరాజయక్ష్మాణాం। కాసంశ్వాసంచదారుణం।
పార్శ్వశూలంచ హృచ్ఛూలం రక్తపిత్తం జ్వరంతథా॥

తా॥ అడ్డసరపాకును తీసుకొనివచ్చి తొక్కి ఎనిమిదిరెట్లు నీళ్లుపోసి నాలుగవవంతు మిగులునట్లు కషాయము గాచి, వడియగట్టి ఈ కషాయమునకు నాలుగవవంతు పంచదారయు, పంచదారకు నాలుగవవంతు నెయ్యియు జేర్చి పాకముచేసి, లేహపాకమగువరకు వండి, చల్లారినపిదప పంచదారతో సమము తేనెయు తేనెకు నాలుగవవంతు పిప్పలీచూర్ణమును జేర్చి కలిపి రోగబలానుసారముగ సేవించిన రాజయక్ష్మలు, కాసలు, శ్వాసలు, పార్శ్వశూల, హృచ్ఛూల రక్తపిత్తము, జ్వరము మొదలగునవి హరించును. (యోగమునందు స్వరసము జెప్పబడినను వైద్యులు కషాయముచే జేయువాడుక కలదు. గనుక నిచ్చట కషాయము వ్రాయబడినది.) ఇతిక్షయరోగచికిత్సా.

—♦ పాండురోగచికిత్సా. ♦—

—♦ త్రిఫలాయసచూర్ణము. ♦—

శ్లో॥ త్రిఫలాద్వికరంజాగ్ని। కుండలీచూర్ణసంయుతం।
పాండురోగీపిబేల్లోహ। రజస్తక్రేణమండలం॥

తా॥ త్రిఫలములు గానుగచెక్క, నెమలిచెక్క, చిత్రమూలము, నల్లఉప్పిచెక్క, వీనిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రము లోహభస్మము గలిపి అవుమజ్జిగతో ఒకమండలము సేవించిన పాండువులు శోఫలు హరించును.

ఇతి పాండురోగచికిత్సా.

—♦ శోఫరోగ చికిత్సా—శోఫముద్గరరసము. ♦—

శ్లో॥ రసం గంధం మృతం తామ్రం। పథ్యా వాలుకగుగ్గులు।
సమమాజ్యేనసంయుక్తా। గుళికాఃకారయేత్తతః।
ఏకైకాం సేవయేద్వైద్య। శ్శోఫపాండ్వపనుత్తయే।
శీతలంచ జలందేయంతక్రంచామ్లం విసర్జయేత్।
శోఫముద్గరనామ్నాయం పూజ్యపాదేననిర్మితః॥

తా॥ శుద్ధిజేసినరసము, శుద్ధిజేసిన గంధకము, తామ్రభస్మము కరక్కాయలు, కూతురబుడమ, శుద్ధిజేసిన గుగ్గిలము వీనిని సమభాగములుగ గ్రహించి నేతితో బాగుగ మర్దించి అయిదు చిన్నముల యెత్తు మాత్రలుజేసి, యందొకదానిని సేవించి, పిదప శీతోదకమును పానముజేసిన శోఫ పాండువు హరించును. ఇది పూజ్యపాదునిచే నిర్మింపబడిన శోఫముద్గరరస మనబడును. దీనియందు మజ్జిగను పులుసును వర్జింపవలయును.

—♦ రస భూ ప తి. ♦—

శ్లో॥ రసగంధామృతంతుల్యం। తీక్ష్ణమాదుంబరంసమమ్।
హంసపాద్రిద్రవైఃఖల్వే। మర్దితందివసత్రయం।
కాచకుప్యాంనివేశ్యాథ। లేపయేద్వస్త్రమృత్తికామ్।
వాలుకాయంత్రకేక్షిప్త్వా। శనైర్మృద్వగ్నినాపచేత్।
ద్విషడ్యామం సముద్ధృత్య। చూర్ణయేన్మాషమాత్రకం।
ఆర్ద్రికస్యానుపానేన। సర్వశోఫంనిహంతిచ।
రసోహ్యగ్నికుమారాఖ్యో। యోగోయంరసభూపతిః॥

తా॥ శుద్ధిజేసినరసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన నాభి, తామ్రభస్మము, ఉక్కుభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి



ఖల్వమున వైచి హంసపాదియాకు రసముతో మూడుదినములు మర్దించి గాజుకుప్పెలో నునుచి చీలమన్ను లేపనము జేసి, వాలుకాయంత్రమున పండ్రెండు ఝాములు సూక్ష్మాగ్నిచే వండి, సాంగశీతలమున దీసి చూర్ణముజేసి యందు మాషప్రమాణమును అల్లపు రసముతో సేవించిన సర్వశోఫలు హరించును. ఇది అగ్నికుమారము రసభూపతి అని జెప్పంబడును.

ఇతిశోఫరోగచికిత్సా.

♦ వాతరోగచికిత్సా—వాతగజాంకుశరసము.♦ —

శ్లో॥ మృతంసూతంమృతంలోహం। తాప్యంగంధకతాళకం।
పథ్యాశృంగివిషంవ్యోషమగ్నిమంథశ్చటంకణం।
తుల్యంఖల్లేదినంమర్ద్యం। ముండీనిర్గుండికాద్రవైః।
ద్విగుంజాంవటికాంఖాదే। త్సర్వవాతప్రశాంతయే।
కణాచూర్ణయుతంచైవ। జింగీక్వాథంపిబేదను।
సాధ్యాసాధ్యం నిహంత్యాశు। రసోవాతగజాంకుశః।
సప్తాహాద్గృధ్రసీహంతి। దారుణం సన్నిపాతికం।
క్రోష్టుశీర్షకవాతంచా। వృషబాహుకసంజ్ఞకం।
మన్యాస్తంభమూరుస్తంభం। హనుస్తంభం వినాశయేత్।
పక్షఘాతాదిరోగేషు। కథితఃపరమోత్తమః॥

తా॥ రసభస్మము,లోహభస్మము, స్వర్ణమాక్షికము,శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన తాళకము, కరక్కాయ, కర్కాటశృంగి, నాభి,త్రికటుకములు,నెల్లి, పొంగించిన వెలిగారము,ఇవి సమభాగములుగ చూర్ణముచేసి ఖల్వమునందుంచి బోడతరపు రసముచేతనున్ను వావిలిరసముచేతనుబాగుగమర్దించి రెండు గురిగింజల ప్రమాణము మాత్రలు

జేసి పూటకొక మాత్ర. పిప్పలిచూర్ణము, గుంటగలగర కషాయముతో పుచ్చుకొనిన సన్నిపాతము, గృధ్రవాతము, క్రోష్టువాతము, శీర్షవాతము, అపబాహుకము, మన్యాస్తంభము, ఊరుస్తంభము, హనుస్తంభము, పక్షఘాతము మొదలగు సాధ్యాసాధ్యములుగ నుండు సర్వవాతములు హరించును. ఇయ్యది వాతగజాంకుశమనంబడును.

—♦ వాతారిరసము. ♦—

శ్లో॥ రసభాగోభవేదేకో। ద్విగుణోగంధకోమతః।
త్రిగుణాత్రిఫలాగ్రాహ్యా। చతుర్భాగంతు చిత్రకం।
గుగ్గులోః పంచభాగమే। రండతైలేన మర్దయేత్।
క్షిప్త్వాత్రపూర్వకం చూర్ణం। పునస్తేనైవమర్దయేత్।
గుటికాకర్షమాత్రాంతు। భక్షయేత్ప్రాతరుత్థితః।
నాగరైరండమూలానాం। క్వాథంతదనుపాయయేత్।
అంగమేరండతైలేన। స్వేదయేత్పృష్ఠదేశతః।
విరేకేతేన సంజాతే। స్నిగ్ధముష్ణంచ భోజయేత్।
వాతారిసంజ్ఞకోహ్యేష। రసోసర్వాత్రసేవితః॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము, పాలు, శుద్ధిజేసిన గంధకము రెండు పాళ్ళు, త్రిఫలములు మూడు పాళ్ళు, చిత్రమూలము నాలుగు పాళ్ళు, గుగ్గిలము ఐదు పాళ్ళు, ముందుగా గుగ్గిలమును ఆముదముతో మర్దించి, తర్వాత పై చూర్ణములను కలిపి ఆముదముతో మర్దించి కర్షపరిమాణము గుటికలుజేసి, ప్రతిదినము నొకగుటిక భక్షించి శొంఠి, ఆముదపువేళ్లు వీనిచే కాచిన కాషాయమును పానముజేసి, శరీరమునకు ఆముదము మర్దనజేసిన విరేచనమై సర్వవాతములు హరించును. పథ్యము:—ఉష్ణపదార్థములను భుజించవలయును. ఇది వాతారి రసమనబడును.



—♦ కాలాగ్నిరుద్రరసము. ♦—

శ్లో॥ శుద్ధసూతం విషం గంధ। మజామోదంఫలత్రయం।
సర్జక్షారంయవక్షారం। వహ్నిసైంధవజీరకం।
సౌవర్చలంవిడంగాని। టంకణంచకటుత్రయం।
విషముష్టిస్సర్వసమో। జంబీరైర్మర్దయేద్దినం।
మరీచమాత్రవటికా। హ్యగ్నిమాంద్యంప్రణాశయేత్।
అశీతివాతజాన్రోగాన్। గుల్మంచగ్రహణీగదాన్।
రసఃకాలాగ్నిరుద్రోయం। పూజ్యపాదేననిర్మితః॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన వసనాభి, శుద్ధిజేసిన గంధకము, అజామోదము, త్రిఫలములు, సర్జక్షారము, యవక్షారము, చిత్రమూలము, సైంధవలవణము, జీలకఱ్ఱ, సౌవర్చలవణము, వాయువిడంగములు, శుద్ధిజేసిన వెలిగారము, త్రికటుకములు, వీనిని సమభాగములుగ చూర్ణముజేసి, దీనికి సమముగ మూడుదినములు కలితో నానబెట్టిన విషముష్టి విత్తుల చూర్ణము కలిపి, నిమ్మపండ్ల రసముతో ఒకదినము బాగుగా మర్దనాజేసి, మిరియపు గింజలంత మాత్రలుచేసి, నెయ్యి, మిరియపుచూర్ణము అనువాని యనుపానముతో నొసగిన అగ్నిమాంద్యము, కుక్షిశూల మొదలగు ఎనుబది వాతములు, గుల్మము, గ్రహణి హరించును. ఇది పూజ్యపాదునిచే జెప్పబడిన కాలాగ్నిరుద్రరసము.

—♦ వాతకులాంతకరసము. ♦—

శ్లో॥ మృగనాభిశివానాగ। కేసరం కలివృక్షజం।
పారదం గంధకంజాతీ। ఫలమేలాలవంగకం।
ప్రత్యేకం కార్షికంచైవ। శ్లక్ష్ణచూర్ణంచకారయేత్।

జలేనమర్దయిత్వాతు। వటీంకుర్యాద్ద్విరక్తికాం।
యథావ్యాధ్యనుపానేన। యోజయేచ్చచికిత్సకః।
అపస్మారేమహాఘోరే। మూర్ఛారోగేచశస్యతే।
వాతజాన్సర్వరోగాంశ్చ। హన్యాదచిరసేవనాత్।
బ్రహ్మణానిర్మితఃపూర్వం। నామ్నావాతకులాంతకః॥

తా॥ కస్తూరి, కరక్కాయ, నాగకేసరములు, తాడికాయ, శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన గంధకము, జాజికాయ, ఏలకులు, లవంగములు, వీనిని ప్రత్యేకము ద్విరక్తికాప్రమాణము మాత్రలుచేసి అనుపానవిశేషములతో సేవించిన అపస్మారము, ఘోరమైన మూర్ఛ రోగము, సర్వవాతములు శీఘ్రముగ హరించును. ఇది పూర్వకాలమున బ్రహ్మచే నిర్మింపబడిన వాతకులాంతకరసము.

## —♦ పైత్యరోగచికిత్సా—చంద్రకళారసము. ♦—

శ్లో॥ ప్రత్యేకంతోలమానేన। సూతకాంతాభ్రభస్మకం।
సమంసమం గంధకంచ। కృత్వాకజ్జలికాంతథా।
ముస్తామాలతిదూర్వాభిః। కేతకీస్తనవారిణా।
సహదేవ్యాః కుమార్యాశ్చ। పర్పటస్యచవారిణా।
మృణాళస్యశతాహ్వయా। శ్వేతవర్యారసేనచ।
భావయిత్వాప్రయత్నేన। దివసేదివసేపృథక్।
తిక్తపేస్గుడూచికాసత్వం। పర్వటోశిరమాగధీ।
శ్రీగంధం శారిబై తేషాం। సమాంశంసూక్ష్మచూర్ణితం।
ద్రాక్షాదికకషాయేణ। సప్తధా పరిభావయేత్।
చాయాయాంపరిశోష్యాథ। వట్యః కార్యాశ్చణోపమాః।
అయంచంద్రకళానామ। రసేంద్రఃపరికీర్తితః।



సర్వపైత్యగదధ్వంసీ। వాతపైత్యగదాపహః।
అంతర్బాహ్యమహాదాహ। విధ్వంసోయంమహారసః।
గ్రీష్మకాలే శరత్కాలే। విశేషేణప్రశస్యతే।
కృతేనాగ్నిమాంద్యంచ। మహాతాపజ్వరంహరేత్।
శోషంమూర్ఛాంహరత్యాశు స్త్రీణాం రక్తం మహాస్రవం।
ఊర్ధ్వాధోరక్తపిత్తంచ। రక్తవాంతింవిశేషతః।
మూత్రకృచ్ఛ్రాణి సర్వాణి। నాశయేన్నాత్రసంశయః॥

తా॥ శుద్ధిజేసిన రసము, కాంతభస్మము, అభ్రకభస్మము, శుద్ధిజేసిన గంధకము, వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి, కాటుకతో సమానముగ మర్దించి పిదప భద్రముస్తలు, విరజాజిపువ్వులు, గరికవేళ్ళు, మొగలిచన్ను, సహదేవి, కలబంద, పర్పాటకము, తామరతూడ్లు, అడవిసదాప, పిల్లిపీచరవేళ్ళు అనువానిని శీతోదకముతో ప్రత్యేకప్రత్యేకముగ దంచి, రసముతీసి ప్రతిదానితో ఒక్కొక దినము మర్దించి అందు తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేళ్లు, పిప్పళ్లు, శ్రీగంధము, సుగంధపాల, అనువానిని సమభాగములుగ చూర్ణము జేసి కలిపి దీనిని ద్రాక్షపండ్లు, ఖర్జూరపండు పంచదార, ఇప్పపువ్వు, తేనె, తవాక్షీరి యష్టిమధుకము, అనువానికషాయముతో ఏడు దినములు భావనచేసి, నీడ నెండించి శనగగింజలంతేసి మాత్రలు జేసి యందొకదానిని దీపద్రాక్షపండ్లు, తేనె అను వాని యనుపానముతోడ సేవించిన సర్వపైత్యములు, వాతపిత్తజనితరోగములు, కడుపులోమంట, వెలపట తాపము, కడుదాహము, అగ్నిమంద్యము, కడుతాపజ్వరము, శోష, మూర్ఛ, అనురోగములను జాజికాయలచూర్ణయుక్తముగ పాకముచేయబడిన గోఘృతానుపానముతోగాని, లేక మామిడి

చెక్క రసములో సున్నపునీరు, మూడునూనెబొట్లు కలిపిగాని సేవించిన కుసుమరోగములును ఖర్జూరపుపండు, తేనె లేక గుమ్మడుపండు తేనె అనుపానిలో చేసితోగాని సేవించిన ఊర్ధ్వగత అధోగత రక్త పైత్యములును రక్తవాంతులును, మూర్ఛయు సర్వమూత్రకృచ్ఛ్రములును, గుబులుగల పైత్యములును, అస్థిస్రావరోగములును హరించును. ఈచంద్రికళారసము, రక్తపిత్తముల పోకడమటయందు కడు ప్రసిద్ధిం జెందినది. మఱియు నీరసము గ్రీష్మశరత్కాలములయందు విశేషముగ ప్రశస్తంబు.

## —♦ చింతామణిరసము. ♦—

శ్లో॥ కర్షైకంరససిందూరం। తత్సమంమృతమభ్రకం।
అర్ధం మృతలోహంచ। స్వర్ణశాణంప్రపేద్బుధః।
కన్యారసేనసంమర్ద్య। గుంజామానాంవటీంచరేత్।
అనుపానాదికందద్యా। ద్బుద్ధ్వాదోషబలాబలం।
హంతిశ్లేష్మాన్వితంవాతం। కేవలంపిత్తసంయుతం।
హృల్లాసమరుచిందాహం। వాంతింభ్రాంతింశిరోగ్రహం।
ప్రమేహం కర్ణనాదంచ। జ్వరగద్గదమూకతాం।
బాధిర్యంగర్భిణీరోగ। మశ్మరీసూతికామయం।
ప్రదరం సోమరోగంచ। యక్ష్మాణాంజ్వరమేవచ।
బలవర్ణాగ్నిదస్సమ్యక్। కాంతిపుష్టిప్రసాదకః।
చింతామణిరసఖ్యాయ। శ్చింతామణిరివాపరః॥

తా॥ రససిందూరము,కర్షప్రమాణము,అభ్రకభస్మము,కర్షప్రమాణము, లోహభస్మము, అర్ధకర్షము, సువర్ణభస్మము, శాణప్రమాణము వీనిని ఖల్వములోనునిచి కలుబంద రసముతో బాగుగ మర్దించి గుంజాప్రమాణము వటికలుజేసి, అనుపానవిశేషములతో సేవించిన శ్లేష్మవాతములు, పిత్తరోగములు, హృద్రోగము, అరుచి, దాహము, వాంతి, భ్రాంతి, శిరోరోగము ప్రమేహము, కర్ణనాదము, జ్వరము, మూగత్వము, చెముడు, గర్భిణీరోగము, అశ్మరి, సూతికారోగము, ప్రదరరోగము, సోమరోగము, క్షయ, మొదలగు సర్వరోగములు హరించుటయేగాక బలము వర్ణము అగ్నిదీప్తికాంతి, పుష్టి మొదలగు సుగుణములిచ్చును. ఇది చింతామణిరసమనబడును. ఇది చింతామణివలె మిగుల ప్రసిద్ధిగలది.



## —♦ సూర్యావర్తిరసము. ♦—

శ్లో॥ మృతాభ్రంమాక్షికంచైవ। హేమకార్పాసబీజకం।
టంకణంమౌక్తికంచైవ। గుడూచీసత్త్వమేవచ।
కాకబింబస్యబీజాని। చూర్ణం గీర్వాణపుష్పకం।
సర్వాన్సమంహింగుళంచ। జంబీరరసమర్దితం।
ద్రాక్షార్ద్రకరసేనైవ। మర్దితందివసత్రయం।
సర్వపైత్యహరశ్చైవ। వాతపైత్యగదాపహః।
మేహపైత్యహరశ్చైవ। హిక్కాచర్దివినాశనః।
సూర్యావర్తిరసోనామహ్యశ్వినీదేవనిర్మితః॥

తా॥ అభ్రకసింధూరము, శుద్ధిజేసిన హేమాక్షికము, భమిడిప్రత్తిగింజలలోని పప్పు, శుద్ధిజేసిన వెలిగారము, ముత్యములభస్మము తిప్పసత్తు, కాకిదొండగింజలు, లవంగములు, ఇవి సమభాగములు. శుద్ధిజేసిన ఇంగిలీకము, అన్నిటితో సమము. వీనినెల్ల ఖల్వములో నునిచి నిమ్మపండ్ల రసముచేతనున్ను, ద్రాక్షపండ్లరసముచేతనున్ను, అల్లపురసముచేతనున్ను బాగుగ మూడుదినములు మర్దించి అనుపానవిశే

షములతో సేవించిన సర్వపైత్యములు వాతపైత్యములు, మేహపైత్యములు, ఎక్కిళ్లు, వాంతి హరించును. ఇది అశ్వినీదేవతలచే చెప్పబడిన సూర్యావర్తరసము. ఇది పైత్యములను హరించుటయందు ప్రసిద్ధిబొందినది.

—♦ శ్లేష్మరోగచికిత్సా—శ్వాసకుఠారరసము. ♦—

శ్లో॥ రసం గంధం విషంచైవ। టంకణంచమనశ్శిలా।
ఏతాని టంకమాత్రాణి। మరిచంచాష్టటంకకం।
ఏకైకంమరిచందత్వా। ఖల్వేసూక్ష్మంవిమర్దయేత్।
త్రికటుం టంకమాత్రించ। దత్వాపశ్చాద్విచూర్ణయేత్।
సర్వమేకత్రసంయోజ్య। కాచకుప్యాంవినిక్షిపేత్।
కాసేశ్వాసేచమందాగ్నౌ వాతశ్లేష్మామయేషుచ।
గుంజామాత్రం ప్రదాతవ్యం। పర్ణఖండేనధీమతా।
సన్నిపాతేచ మూర్ఛాయాం। మపస్మారేతథాపునః।
అతిమోహాత్వమాపన్నే। నస్యందత్వావిచక్షణః।
రసశ్శ్వాసకుఠారోయం। సర్వశ్వాసవికారహా॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసినగంధకము, శుద్ధిజేసిన నాభి, శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధిజేసిన మణిశిల, ఇవి ప్రత్యేకము టంకప్రమాణము. మిరియములు ఎనిమిది టంకముల ప్రమాణము. ఈమిరియములు ఖల్వమున ఒక్కొకగింజ చొప్పున బాగుగ మర్దించవలయును. త్రికటుకముల చూర్ణము టంకప్రమాణము. వీనినెల్లను బాగుగ మర్దించి, గాజుకుప్పెయందు భద్రపరచి గుంజప్రమాణమును తమలపాకులతో సేవించిన కాసశ్వాసలు, మందాగ్ని వాతశ్లేష్మరోగములు, సన్నిపాతములు, మూర్ఛ, మొదలగు రోగ



ములు హరించును. కఠినమగు మూర్ఛ గలిగినపుడు ఈయౌషధమును నస్యము జేయించవలయును. ఇది శ్వాసకుఠారరసము. సర్వశ్వాసలను హరించును.

—♦ వ్యాఘ్రీహరీతకీ. ♦—

శ్లో॥ సమూలపుష్పచ్ఛద కంటకార్యాస్తులాం జలద్రోణపరిప్లుతాంచ।
హరీతకీనాంచ శతం నిదధ్యాదధాత్రపక్త్వా చరణావశేషం।
గుడస్యదత్వాశతమేతదగ్నౌ విపక్వముత్తీర్యతతస్సుశీతే।
కటుత్రికంచద్విపల ప్రమాణం ఫలానిషట్పుష్పరసస్యతత్ర।
క్షిపేచ్చతుర్జాతఫలం యథాగ్ని ప్రయుజ్యమానో విధినావలేహః।
వాతాత్మకంపిత్తకఫాత్మకంచద్విదోషకాసానపియాంస్త్రిదోషాన్।
క్షయోద్భవంచక్షతజంచ నాశ్యాత్ సపీ సశ్వాసమురఃక్షతంచ।
యక్ష్మాణమేకాదశరూపముగ్రంభృగూపదిష్టంహిరసాయనంస్యాత్॥

తా॥ వాకుడుచెట్టు సమూలము. ఒక తులా ప్రమాణము. కరక్కాయలు నూరు. ఒకద్రోణప్రమాణోదకమున వైచి నాలుగవవంతు మిగులునట్లు కషాయము గాచి అందు నూరు ఫలముల బెల్లము చేర్చి పాకము జేసి, చల్లారినపిదప త్రికటుకములు ప్రత్యేకము రెండు ఫలములు. తేనె, ఆరు ఫలములు, చాతుర్జాతక చూర్ణము ప్రత్యేకము. పలప్రమాణము వైచి కలియగలిపి బలానుసారముగ సేవించిన వాతము, కఫము, పిత్తము మొదలగు ద్వితిదోషజన్యకాసలు పీనస, క్షతక్షయము, శ్వాస, ఉరఃక్షతము మొదలగు ఏకాదశక్షయలు హరించును. ఇది భృగూపదిష్టమైన రసాయనము.

—♦ అమృతాంకరసము. ♦—

శ్లో॥ రసగంధత్రికటుకం। గ్రంధికంచవ్యచిత్రకం।

అమృతం లవణం తుల్యం। భృంగస్వరసమర్దితం।
గుంజా మాత్రాశ్చవటికాః। పంచకాసాన్ వినాశయేత్।
అమృతాంతకరసోనామ్నా। వింశతిశ్లేష్మరోగజిత్।
అశీతివాతరోగాంశ్చ। నాశయేన్నాత్రిసంశయః।
అనుపానవిశేషేణ। సర్వరోగహరంపరం॥

తా॥ శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, త్రికటుకములు మోడి, చెయ్యము చిత్రిమూలము, శుద్ధిజేసిన నాభి, సైంధవలవణము, వీనిని సమభాగములుగ ఖల్వములో నునుచి, గుంటగలగరాకు రసముతో బాగుగ మర్దించి గురిగింజలంత మాత్రిలు జేసి, యందొకదానిని తేనె పిప్పలితో సెవించిన, అయిదు కాసములు, ఇరువది శ్లేష్మరోగములు, ఎనుబది వాతరోగములున్ను అనుపానవిశేషముల చేత సర్వరోగములును హరించును.

## —♦ శ్వాసభైరవరసము. ♦—

శ్లో॥ రసం గంధం విషం వ్యోషం। మరిచంచవ్యచిత్రికం।
ఆర్ద్రికస్వరసేనైవ। సంమర్ద్యవటికాంతతః।
గుంజాద్వయప్రమాణేన। ఖాదేత్తోయానుపానతః।
స్వరభేదం నిహంత్యాశు। కాసం శ్వాసంసు ముజ్జయం॥

తా॥ శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిననాభి, త్రికటుకములు, మిరియములు, చెవ్యము, చిత్రిమూలము వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి, అల్లపురసముతో బాగుగ మర్దించి రెండుగురిగింజలంతేసి మాత్రిలు జేసి, పూట కొక మాత్ర చొప్పున నీళ్ళతో సేవించిన స్వరభేదము, కాసశ్వాసలు శీఘ్రముగా హరించును.

ఇది శ్లేష్మరోగచికిత్సా.



## —♦ అజీర్ణరోగచికిత్సా—క్రివ్యాదరసము. ♦—

శ్లో॥ ద్విపలంగంధకంశుద్ధం। ద్రావయిత్వావినిక్షిపేత్।
పారదంపలమానేన। మృతశుల్బాయసీపునః।
తేనమానేనసంమిశ్ర్య। పంచాంగుళదళేక్షిపేత్।
తతోవిచూర్ణ్యయత్నేన। నిక్షిప్యాయసపాత్రికే।
ఛుల్ల్యానివేశ్యయత్నేన। జ్వాలయేన్మృదుచాలనం।
ప్రస్థమాత్రంరసంసమ్య। గ్జంబీరస్యప్రయోజయేత్।
సంమర్ద్యంపంచకోలోత్థైః। కషాయైస్సామవేతసైః।
భావనాఖలుదాతవ్యా। పంచాశత్ప్రమితాస్తథా।
భృష్టటంకణచూర్ణేన। తుల్యేనసహమేళయేత్।
తదర్ధంకృష్ణలవణం। సర్వతుల్యంమరీచకం।
సప్తధాభావయేత్పశ్చా। చ్చణకక్షారవారిణా।
తతస్సంశోష్యసంపిష్య। కుప్యాస్తుజఠరేక్షిపేత్।
అత్యర్ధగురుమాంసాని। గురుభోజ్యాన్యనేకశః।
భక్షిత్వాకంఠపర్యంతం। చతుర్వల్లమితంరసం।
పట్వమ్లతక్రసహితం। పిబేత్తదనుపానతః।
క్షిప్రంతజ్జీర్యతేభుక్తం। జాయతేదీపనంపునః।
రసఃక్రివ్యాదనామాయం। ప్రోక్తామంథానభైరవైః।
సింహళక్షోణిపాలస్య। భూరిమాంసప్రియస్యచ।
దిష్ట్యారోగ్యమాసమాసాద్య। భైరవానందయోగినా।
కుర్యాద్దీపముద్ధృతంచపవనం। దుష్టామయోచ్చోషణం।
తుందస్థాల్యనిబర్హణంగదహృతిం। మూలార్తిశూలాపహమ్।
గుల్మప్లీహవినాశసంగ్రహిణి కావిధ్వంసనంప్రసనం।

వాతగ్రంథి మహోదరాపహరణం క్రవ్యాదనామారసః॥

తా॥ శుద్ధిజేసి కరగించిన ఆమ్లసారగంధకము రెండుఫలములు శుద్ధిజేసినరసము ఒకఫలము తామ్రభస్మము ఇనుపభస్మము ఇవి దినుసు కొక్కొక్క ఫలము ఇటుల వీనినెల్ల ఖల్వములోనునుచి చూర్ణము జేసి ఆముదపాకులోఁజుట్టి ఇనుపపాత్రిలోనునుచి దానిపై మరియొక యినుపపాత్రినుమూసి పొయిమీదనునుచి మృద్వగ్నితో పాకముజేసి అందొక ప్రస్థము నిమ్మపండ్లరసముబోసి ఇగురునటులగాచి మరల మర్ధించి పంచకోలములు దినుసుకొక్కొక్కతులము చొప్పున దంచి కషాయముగాచి దానితోడను పుల్లప్రబ్బలి రసముతోడను మర్ధన భావనలు చేయవలయు ఇటులయాభై మర్దనలు భావనలుజేసి దానికి సమముగవేల్చిన వెలిగారమును వెలిగారమున కర్ధభాగము సౌవర్చలవణము వీనికన్నిటికి సమము మిరియముల చూర్ణమునుగలిపి సెనగబూడిదనీళ్లతో నేడుభావనలుజేసి పిదపనూరి ఎండించి గాజుకుప్పెలోనునుచి పాకముజేసి నాలుగువల్లములయెత్తును సైంధవలవణము పులిసినచల్ల అనుపానియను పానముతోడ సేవించిన కంఠపర్యంతము మిక్కుటముగ గురుమాంసములు అనేక గురుభోజనములు భక్షించినయవి శీఘ్రముగ జీర్ణంబై అగ్నిదీపనముగలుగు ఈక్రవ్యాదిరసము మంథానభైరవునిచే జెప్పబడియె మఱియు దీనిని భైరవానందయోగి బహుమాంసప్రియుండగు సింహళద్వీపపురాజుకుంజెప్పె ఇయ్యది అగ్నిదీపనమును గలుగంజేయుటయేగాక ప్రకోపించిన వాతమును దుష్టరోగములను కడుపుపెరుగుట శరీరతాపము మూలరోగము శూల గుల్మము ప్లీహము గ్రహణి స్రంసనము వాతగ్రంధులు మహోదరము అను రోగములను హరింపంజేయు.



—♦ అగ్నికుమారరసము. ♦—

శ్లో॥ రసేంద్రగంధం సహటంకణేనసమం విషంయోజ్యమిదంత్రిభాగం।
కపర్దశంఖావపిచత్రిభాగౌ మరీచచూర్ణాష్టగుణంవిదధ్యాత్।
సుపక్వజంబీరరసేఘ్నమృష్టశ్శుద్ధోభవేదగ్నికుమారఏషః।
విషూచికారోచక సన్నిపాతేదేయం ద్విగుంజం యదివాప్యజీర్ణే।
శ్రీపర్ణఖండేన యథాబలంచ శీతం జలంచానుపిబేత్పరంతు॥

తా॥ శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన వెలిగారము, ఇవి సమభాగములు. శుద్ధిజేసిన నాభి మూడుభాగములు. మరియాలచూర్ణము ఎనిమిదిభాగములు. ఇటుల వీనినెల్ల ఖల్వములో నునుచి నిమ్మపన్డ్లరసముచేత బాగుగ మర్దించి రెండు గురిగింజలంతేసి మాత్రలు జేసి, నీడనెండించి యందొకదానిని శరీరబలము నెఱిగి ప్రాతస్సాయంకాలములయందు తమలపాకులతో సేవించి, పిదప శీతోదకము త్రాగిన విషూచిజ్వరము, అరుచి, సన్నిపాతము అజీర్ణము ఇవి నశించును.

—♦ గ్రహణిరోగచికిత్సా—అగ్నికుమారము. ♦—

శ్లో॥ దగ్ధాంకపర్దికాంపిష్ట్వా। త్ర్యూషణం టంకణం విషం।
గంధకంశుద్ధసూతంచ। తుల్యంజంబీరజద్రవైః।
మర్దయేద్భక్షయేన్మాషం। మరిచాజ్యంలిహేదను।
నిహంతిగ్రహణీరోగం। పథ్యంతక్రౌదనంహితం॥

తా॥ శంఖభస్మము, త్రికటుకములు, వెలిగారము, శుద్ధిజేసిన పాదరసము వీనిని సమముగ ఖల్వములో నునుచి నిమ్మపండ్లరసముతో బాగుగ మర్దించి, మాషప్రమాణమును మిరియముల చూర్ణము, నెయ్యి వీని అనుపానముతో సేవించిన గ్రహణిరోగము శాంతించును. పథ్యము మజ్జిగఅన్నము భుజించవలయును.

### —♦ గరుడాస్త్రరసము. ♦—

శ్లో॥ ద్విభాగం శుద్ధదరదం। మరీచం టంకణం విషం।
జాతీఫలంతుప్రత్యేక। మేకభాగం వినిక్షిపేత్।
జంబీరస్యరసేనైవ। మర్దయేద్దివసత్రయం।
దేయంగుంజాద్వయం హంతిగ్రహణీంచ చిరంతనాం।
సర్వాతిసారశమనం। షడ్వింశత్క్రోదనంచరేత్।
గరుడాస్త్రరసోనామ హ్యశ్వినీదేవభాషితః॥

తా॥ శుద్ధిజేసిన ఇంగిలీకము రెండు భాగములు. మిరియములు, వెలిగారము, శుద్ధిజేసిన నాభి, జాజికాయలు ఇవి దినుసున కొక్కొకభాగము. వీనిని ఖల్వములో నునిచి నిమ్మపండ్ల రసముచే మర్దించి రెండు గురిగింజల ప్రమాణము సేవించిన గ్రహణి, అతిసారము, హరించును. దీనియందు మజ్జిగఅన్నము భుజించుట పథ్యము.

ఇది గ్రహణిరోగచికిత్స.

### —♦ శూలరోగచికిత్స—శూలకుఠారరసము. ♦—

శ్లో॥ టంకణం పారదం గంధం। త్రిఫలావ్యోషతాళకం।
విషం తామ్రంచ నేపాళం। భృంగస్వరసమర్దితం।
ద్విగుంజామాత్రావటికా। మరీచేనార్ద్రికేణవా।
సర్వశూలకుఠారోయం। విష్ణుచక్రమివాసురాః॥

తా॥ శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన తాళకము, శుద్ధిజేసిన నాభి, తామ్రభస్మము, శుద్ధిజేసిన నేపాళములు వీనిని సమభాగములుగ ఖల్వములో నునుచి గుంటగలగరాకు రసముతో మర్దించి రెండు గురిగింజలంత మాత్రలు జేసి యందొకదానిని మిరియపు చూర్ణముతో గాని లేక అల్లపు రసముతోగాని సేవించిన విష్ణుచక్రము రాక్షసులను నాశనము జేయు విధమున సర్వశూలలను హరించును.

### —♦ శూలాంతకరసము. ♦—

శ్లో॥ భస్మసూతస్యఖస్యాపి। ఫలమేకంపృథక్ పృథక్।
తామ్రభస్మఫలేద్వేతు। గంధకస్య ఫలత్రయం।
హరితాళస్యకర్షాంశం। విమలంహేమమాక్షికం।
ఫలార్ధంహాలినీకందం। నాగవంగౌ ఫలార్ధకౌ।
చతుష్ఫలంతు త్రివృత। మేతత్సర్వంవిచూర్ణయేత్।
భూధాత్రీ స్వరసేనైవ। భావయేత్సప్తధాభిషక్।
తథాదంతీద్రవైర్వల్లం। దద్యాదార్ద్రికవారిణా।
తేనకోష్ఠవిశుద్ధేతు। దధిభక్తంతుభోజయేత్।
సర్వాణిశూలానిహరే। ద్రసః శూలాంతకోమతః॥

తా॥ రసభస్మము, అభ్రకభస్మము ఇవి ప్రత్యేకము ఫలప్రమాణము తామ్రభస్మము రెండు ఫలములు శుద్ధిజేసిన గంధకము మూడు ఫలములు, శుద్ధిజేసిన తాళకము కర్షప్రమాణము. రౌప్యమాక్షికము, హేమమాక్షికము పొత్తిదుంప ఇవి అర్ధఫలము. శుద్ధిజేసిన తెగడ నాలుగు ఫలములు ఇటుల వీనిని ఖల్వములో నునుచి చూర్ణము జేసి నేల వుసిరికరసముచే నేడుభావనలును, దంతిరసముచేత నేడుభావనలు జేసి వల్లప్రమాణమును అల్లపు రసముతో సేవించిన కోష్ఠము శుద్ధినొంది సర్వశూలలు హరించును. దీనియందు పెరుగన్నము భుజించుట పథ్యము. ఇది శూలాంతకరసము.

### —♦ కుబేరాక్షాది చూర్ణము ♦—

శ్లో॥ ధనదనయనపఙ్క్తాటంకణౌర్హింగు సింధూరు।



20 FEB '923

చకమరిచశుంఠీదీప్యపథ్యాకణానాం।
క్రిమశ ఇతిచ వృద్ధం చూర్ణముష్ణాంబునాచ।
జనయతి జఠరాగ్నింసర్వశూలంనిహంతి॥

తా॥ గచ్చపప్పు, వెలిగారము, ఇంగువ, సైంధవలవణము, మాదీఫలము, మిరియాలు, శొంఠి, ఓమము, కరక్కాయ, పిప్పళ్ళు వీనిని క్రమముగ హెచ్చించి చూర్ణించి నాలుగు మాడలయెత్తును ఉష్ణోదకముతో సేవించిన సర్వశూలలు హరింపంజేయుటయేగాక అగ్ని దీపనముకూడ గలుగజేయును. ఇతిశూలరోగచికిత్సా.

—♦ మూలరోగచికిత్సా—కాంకాయనగుటికలు. ♦—

శ్లో॥ పథ్యాపంచపలాన్యేక। మజాజ్యామరిచస్యచ।
పిప్పలీపిప్పలీమూల। చవ్యచిత్రకనాగరాః।
ఫలాభివృద్ధాఃక్రమశో। యవక్షారపలద్వయః।
భల్లాతకఫలాన్యష్టౌ। కందస్తుద్విగుణోమతః।
ద్విగుణేనగుడేనైషాం। వటకానక్షసమ్మితాన్।
కృత్వైనంభక్షయేత్ప్రాతః। తక్రమంభోనువాపిబేత్।
మందాగ్నిందీపయత్యేష। గ్రహణీపాండురోగనుత్।
కాంకాయనేన శిష్యేభ్యః। శస్త్రక్షారాగ్నిభిర్వినా।
భిషగ్జితమితిప్రోక్తం। శ్లేష్మమర్శోవికారిణాం॥

తా॥ కరక్కాయబెరడు అయిదు ఫలములు, జీలకర్ర ఒక ఫలము, మిరియములు ఒక ఫలము, పిప్పళ్ళు రెండు ఫలములు, మోడి మూడు ఫలములు. చవ్యం నాలుగుఫలములు, చిత్రమూలము అయిదు ఫలములు, శొంఠి ఆరు ఫలములు, యవక్షారము రెండు ఫలములు, శుద్ధిజేసిన నల్ల జీడిగింజలు, ఎనిమిది ఫలములు, కంద



పదహారు పలములు మొత్తమన్నింటికిరెట్టింపు పాతబెల్లము వీనినెల్ల బాగుగమర్దించి కర్షపరిమాణము వటుకములుజేసి ప్రాతఃకాలమున ఒకటి ఉదకములేక మజ్జిగతో సేవించుచున్న అగ్నిదీప్తిగలుగు గ్రహణి పాండురోగములను హరించు శస్త్రము క్షారము అగ్ని అను చికిత్సలకుకూడ కష్టసాధ్యమైన సమస్తమూలవ్యాధులుగూడ హరించు నని కాంకాయనమహర్షి తనశిష్యుల కుపదేశించెను.

—♦ గౌరీపాషాణాదిలేపనము. ♦—

శ్లో॥ గౌరీపాషాణకకర్షం। స్నుహీకాండేవినిక్షిపేత్।
పాచయేత్పుటపాకేన। తతఉద్ధృత్యయత్నతః।
రేవాచినీచకుష్ఠంచ। కల్కీకృత్యత్రియంసమం।
లేపయేత్తేనచార్శాంసి। నివార్యంతేనసంశయః॥

తా॥ జెముడుకాడలయందొక కర్షపరిమాణము గౌరీపాషాణ మునునుచి పుటపాకముతో పక్వముజేసి పిదపదానితోడ రేవల్చిన్ని చెంగల్వకోష్ఠు సన్నరాష్ట్రము అనువానిని సమభాగములుగజేర్చి మర్దించి కల్కముజేసి లేపనముజేసిన మూలరోగము నిస్సంశయముగ హరించు పుటపాకమనవచ్చి నసప్తులనుదంచి ముద్దజేసి మఱ్ఱియాకులతోజుట్టి రెండంగుళపరిమాణము మన్ను లేపనముజేసి నెఱ్ఱనగు వరకు పిడకల పుటంబుననునిచి పిదప దానియందుండిదీసి పంటెని ఆకులను నూడదీసి లోపలిముద్దనుబిసికి రసముదీసికొనుట.

ఇతిమూలరోగచికిత్సా.

—♦ కుష్ఠరోగచికిత్సా—కుష్ఠనాశనరసము ♦—

శ్లో॥ సూతభస్మద్వినిష్కంస్యా। ద్గంధకంచచతుష్పలం।
సార్ధంచతుష్పలంచిత్రిం। చతుర్వింశఫలంభవేత్।

వాకుచీబీజచూర్ణస్య। ద్వాదశైవమరీచకం।
సర్వమేకత్రసంయోజ్య। నిష్కద్వితయసమ్మితం।
మధునా లేహయేన్మాత్రా ప్రాతః। సర్వకుష్ఠవినాశనః॥

తా॥ రసభస్మము రెండునిష్కములు శుద్ధిజేసిన గంధకము నాలుగుఫలములు చిత్రమూలము నాలుగుఫలములన్నర భావంచి విత్తనములు ఇరువదినాలుగు ఫలములు మిరియాలు పన్నెండుఫలములు ఇటుల వీనినేకముజేసి చూర్ణించి రెండునిష్కముల ప్రమాణము తేనెతో ప్రాంతకాలమున సేవించిన సర్వకుష్ఠులు హరించు.

## నారాయణరసము.

శ్లో॥ రసభస్మసమానేన। గంధకేనసమన్వితం।
తుల్యభాగపురోపేతం। తుల్యత్రిఫలయాన్వితమ్।
వాతారితైలసంయుక్తం। సేవ్యంకర్షార్ధసమ్మితమ్।
మాసేననాశయేత్కుష్ఠం। దుస్సాధ్యమపిదేహినాం।
క్షయంభగందరంశూలం। మూలంగుల్మంచపాండుతాం।
గ్రహణీంచమహాఘోరం। మందాగ్నిమపిదుస్తరం।
ఏవంవిధాన్మహారోగా। న్వినిహంతినసంశయః।
శ్లేష్మరోగాన్ హరేత్సర్వాన్। రసోనారాయణాభిధః॥

తా॥ రసభస్మము శుద్ధిజేసిన గంధకము ఇవిసమభాగములు వీనితోసమము శుద్ధిజేసిన గుగ్గిలము వీనినన్నిటితో సమము త్రిఫలములు ఇటుల వీనిని ఆముదముతోమర్దించి అర్ధకర్షముచొప్పున మాసము సేవించిన అసాధ్యకుష్ఠులు క్షయ భగందరము శూల రోగము గుల్మము పాండువు గ్రహిణి మందాగ్ని శ్లేష్మరోగములు మొదలగు భయంకరమైన సర్వరోగములను హరించు. ఇదినారాయణరసము.



## శ్వేతారిరసము.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధం। త్రిఫలాభృంగవాకుచీ।
భల్లాతకీతిలఃకృష్ణో। నింబబీజంసమంసమం।
మర్దయేద్భృంగజద్రావైః శోష్యం పేష్యంపునఃపునః।
ఇత్థంకుర్యాత్త్రిసప్తాహం। సశ్వేతారిర్భవేత్।
మధ్వాజ్యైర్నిష్కమాత్రంతు। ఖాదేచ్ఛ్విత్రవినాశయేత్॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము శుద్ధిజేసినగంధకము త్రిఫలములు గుంటగలగర భావంచివిత్తనములు శుద్ధిజేసిన జీడిగింజలు నల్లనువ్వులు వేపగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలిజేరు రసముతో ఇరువదియొకమారు భావనమర్దలునజేసి నిష్కప్రమాణము తేనె నెయ్యి వీనితో సేవించిన తెల్లకుష్ఠుహరించు. ఇది శ్వేతారిరసము.

## అశ్వహాదిలేపము.

శ్లో॥ అశ్వహారజనీ హేమ। ప్రత్యక్పుష్పీంప్రదహ్యాచ।
చూర్ణంచసర్జికాక్షారం। నీరందత్వాప్రలేపయేత్।
స్థాపయిత్వాతతస్థానం। మండలాగ్రేణలింపతి।
పాటలానిపతత్యంగే। విస్ఫోటాశ్చాతిదారుణాః।
సంభవంతితిలరక్తాః। కృష్ణవర్ణాభవంతితే।
మిలంతిస్వశరీరేచ। దివ్యరూపోభవేన్నరః॥

తా॥ గన్నేరు, పసపు, ఉమ్మెత్త, ఉత్తరేణి భస్మములును, సజ్జక్షారమును సమభాగములుగ నీటితో మర్దించి, తెల్లమచ్చలయందు లేపనముజేసిన పాటలవర్ణముగ పొక్కులు పొక్కి అవి ఎరుపుగాగాని, నలుపుగాగాని మారి శరీరములో కలసిపోవును.

—♦ విషాదిలేపనము. ♦—

శ్లో॥ విషవరుణ హరిద్రా చిత్రికాగారధూమమపల మరిచదూర్వాః
క్షీరమార్కస్నుహీభ్యాం।
దహతిపతితమాత్రా త్కుష్ఠజాతి ర శేషాః కులిశమివసరోషాచ్ఛక్ర
హస్తాద్విముక్తం॥

తా॥ నాభి, ఉలిమెరచెక్క, పసుపు, చిత్రిమూలము, కరుధూపము, నల్లజీడిగింజలు, మిరియాలు, గరికవేళ్ళు వీట్లను జిల్లేడుపాలు, జెముడుపాలు కలిపి నూరి రాచిన సమస్తకుష్ఠులు కడుశీఘ్రముగ హరించును. ఇతి కుష్ఠరోగచికిత్సా.

—♦ శ్లీపదాదిరోగ చికిత్సా—ప్రాణవల్లభరసము. ♦—

శ్లో॥ లోహం తామ్రం వరాటంచ। తుత్థంహింగుళత్రికం।
స్నుహీమూలంయవక్షారం। జైపాలంటంకణం త్రివృత్।
ప్రత్యేకంచపలంగ్రాహ్యా। మజాదుగ్ధేనపేషితం।
చతుర్గుంజాంవటీంఖాదేద్వారిణామధునాపివా।
దోషంరోగంచసంవీక్ష్య। యుక్త్యావాత్రుటివర్ధనం।
నిహంతికామలాంపాండుం। మానాహంశ్లీపదార్బుదం।
గలగండంగడమాలాం। వ్రణానిచహలీమకం।
అపచీంవాతరక్తంచ। కండూం విస్ఫోటకుష్ఠజిత్।
అసాధ్యం సన్నిపాతంచ। గుల్మంరుధిరసంభవం।
ప్రాణవల్లభనామాయంగహనానందభాషితః॥

తా॥ లోహభస్మము, తామ్రభస్మము, గవ్వలభస్మము, శుద్ధిజేసిన మైలతుత్థము, శుద్ధిజేసిన ఇంగిలీకము, త్రిఫలములు జెముడువేరు, యవక్షారము, నేపాళములు, వెలిగారము తెల్లతెగడ ఇవి ప్రి



త్యేకము పల ప్రమాణము గ్రహించి మేకపాలతో మర్దించి నాలుగు గురివిందగింజల ప్రమాణము మాత్రిలు జేసి, తేనెతోగాని వేడినీళ్ళతోగాని సేవించిన కామిలపాండువు, ఆనాహము, శ్లీపదము, అర్బుదముగల గండము గండమాల వ్రణములు హలీమకము, అపచి వాతరక్తము, దురదవిస్ఫోటము కుష్ఠువు అసాధ్య సన్నిపాతము, రక్తగుల్మము మొదలగు రోగములను హరించును. మాత్రప్రమాణము వ్యాధియొక్క బలమునుబట్టి వాడవలయు. ఇది ప్రాణవల్లభరసము, గహనానంధునిచే చెప్పబడెను.

—♦ సురేచకరసము. ♦—

శ్లో॥ అష్టౌనిస్తుషదంతి బీజమపిచేద్వ్యంశాస్త్రయోగంధకాద్ద్వౌచద్వౌ
మరిచస్యటంకణ రసంస్మై కైకభాగం పృథక్।
గుంజామాత్ర మిదం సురేచన కరం దేయంచ శీతాంబునా శోఫం
గుల్మజలోదరం ప్రశమయేత్ప్లీహామయఘ్నంపరం॥

తా॥ బాగుగ శుద్ధిజేయబడిన నేపాళములు ఎనిమిదిభాగములు శొంఠి మూడు భాగములు, శుద్ధిజేసిన గంధకము రెండుభాగములు, మిరియములు రెండుభాగములు, వెలిగారము ఒకపాలు, శుద్ధిజేసిన పాదరసము ఒకపాలు, ఇటుల వీనిని నిమ్మపండ్ల రసముచేత బాగుగ మర్దించి చన్నీళ్ళతో సేవించిన సుఖముగ విరేచనములై ఉబ్బు, గుల్మము జలోదరము. ప్లీహ మొదలగు రోగములు హరించును.

ఇతి శ్లీపదాదిరోగచికిత్సా.

—♦ నేత్రరోగచికిత్సా—చంద్రోదయవర్తి. ♦—

శ్లో॥ హరీతకీవచాకుష్ఠం। పిప్పలీమరిచానిచ।
విభీతకకరంజాని। శంఖనాభిర్మనశ్శిలా।

సర్వమేతత్సమంకృత్వా। హ్యజామూత్రేణపేషయేత్।
నాశయేత్తిమిరంకండూం। పటలాన్యర్బుదానిచ।
అపిత్రివార్షికంశుక్రం। మాసేనైకేన నాశయేత్।
అధికానిచమాంసాని। రాత్ర్యంధత్వంతథైవచ।
వర్తిశ్చంద్రోదయానామ। నృణాంద్రుష్టివిశోధినీ॥

తా॥ కరక్కాయబెరడు, వస, చెంగల్వకోష్ఠు, పిప్పళ్ళు, మిరియములు, తానికాయలలోని పలుకులు, గానుగగింజలు, శంఖము, శుద్ధిజేసిన నాభి, వీనిని సమభాగములు ఖల్వములో నునుచి మేకపంచితముతో నూరి కణికలు జేసి, వీళ్ళతో జాదికన్నులయందు బెట్టిన కండ్లు కానరాకుండుట, దురద, పొరలు, అర్బుదము, మూడు వత్సరములుగ నుండు కంటి పువ్వులు దుర్మాంసము రేజీకటి వీని నొకమాసములో హరించును.

—♦ అర్ధచంద్రోదయము. ♦—

శ్లో॥ కర్పూరం పటికం శంఖం। చందనం మధుశారిబా।
మంజిష్ఠారజనీద్వేచ। కతకం గైరికం సమం।
సర్వైస్సమంచతుత్థంచ। జంబీరరసమర్దితం।
రాత్ర్యాంధంతి మిరంకండూం। పటలంకాచమేవచ।
వర్త్మాంతేజాయతేపుష్పం। మాసేనైకేనశామ్యతి।
అర్ధచంద్రోదయోనామ్నా। సర్వనేత్రరుజాపహః॥

తా॥ పచ్చకర్పూరము, పటికశంఖము, చందనము, యష్టిమధుకము, గూడపాల, మంజిష్ఠపసుపు, మానిపసుపు, చిల్లగింజకావిరాయి, ఇవి సమభాగములు. వీనికన్నిటికి సమము. శుద్ధిజేసిన మైలతుత్థము, ఇటుల వీనిని ఖల్వములో నునుచి నిమ్మపండ్ల రసముతో మ



దించి అంజనమువేసిన రేజీకటి తిమిరము, దురద, పొరలుకాచము, కంటిరెప్పకొనలయందు జనించురోగము, పువ్వులు మొదలగు సర్వనేత్రరోగములు, ఒకమాసములో హరించును.

—♦ వ్యోషాద్యంజనము. ♦—

శ్లో॥ త్రీణికటూనికరం జఫలానిద్వేరజనీ సహసైంధవకంచ బిల్వతరోర్వరుణ స్యచమూలం వారిచరందశమంప్రవదంతి।
హంతతమస్తిమిరంపటలంచ పిచ్చటశుక్రమథార్జునకంచ అంజన కంజనరంజన కంచద్రుక్షనసత్యతివఘ్నశతంచ॥

తా॥ త్రికటుకములు గానుగగింజలు పసుపు మానిపసుపు సైంధవలవణము మారేడువేరుచెక్క ఉలిమిరివేరుచెక్క శంఖము యీపది వస్తువులునూరి అంజనమువేసిన తిమిరము పటలము పిచ్చట శుక్రి అర్జునములను హరించును మంచిదృష్టిగలుగును.

—♦ విషచికిత్సా—మంజిష్ఠావర్గిము. ♦—

శ్లో॥ త్రివృద్విశల్యా మధుకంహరిద్రేమంజిష్ఠవర్గో లవణంచసర్వం।
కటుత్రికంచైవతి చూర్ణితాని శృంగేనిదధ్యాన్మధుసంయుతాని।
ఏషోగదో హంత్యుపయుజ్యమానః పానాంజనాభ్యంజన నస్యయోగైః। అవార్యవీర్యోవిషవేగ హంతామహాగదో నామమహాప్రభావః॥

తా॥ తెల్లతెగడ దంతిమూలము యష్టిమధుకము పసుపు మానుపసుపు మంజిష్ఠపంచలవణములు త్రికటుకములు వీనిని చూర్ణించి తేనెలోగలిపి గోశృంగమునందు భద్రపరచి పానఅంజన అభ్యంజన నస్యములయందుపయోగించిన సమస్తసర్పవిషములు హరించును.

శ్లో॥ జీరకస్యకృతఃకల్కః। ఘృతసైంధవసంయుతః।

సుఖోష్ణోవృశ్చికార్తానాం। సులేపోవేదనాపహః॥

తా॥ జిలకఱ్ఱ కల్కమునందు నేయి సైంధవలవణముగలిపి ఉడికించి నులివెచ్చగనుండుసపుడు లేపనముజేసిన వృశ్చికవిషము హరించును.

—♦ భీమరుద్రరసము. ♦—

శ్లో॥ సూతరాజస్యశోత్తైకం। గంధకస్యతథైవచ।
అభ్రిస్యకర్షంతతోదేయం। శోలైకంకాంతలోహకం।
పరోక్తేనౌషధేనైవ। భావయేచ్చపృథక్ పృథక్।
విశాలాబృహతీబ్రాహ్మీ। సౌగంధికసుదాడిమైః।
మర్కట్యాశ్చాత్మగుప్తాయాః। స్వరసేనపృథక్ పృథక్।
ఏతద్రక్తికమానేన। వటికాంకారయేద్భిషక్।
వటీమేకాంభక్షయిత్వా। పిబేచ్ఛీతజలంతతః।
భీమరుద్రరసోనామ। అసాధ్యమపిసాధయేత్।
కుక్కురస్యశృగాలస్య। విషంహంతిసుదుస్తరం॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము ఒకతులము శుద్ధిజేసిన గంధకము ఒకతులము అభ్రకభస్మము ఒకకర్షము కాంతలోహభస్మము ఒకతులము ఇట్టుల వీనిని మెత్తగాచూర్ణించి పాపర పాకుడు బ్రాహ్మి నీలకమలము దూలగొండ శతావరి పిట్లయొక్క స్వరముచేత వేరు వేరుగ భావనజేసి గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకొక మాత్ర చన్నీళ్లతో పుచ్చుకొనవలయును ఇట్టులజేసిన అసాధ్యములుగనుండు కుక్క నక్క మొదలగు వాట్లయొక్క విషముహరించును.

భీమరుద్రరసము—ఇతివిషచికిత్సా.



—♦ ప్రదరరోగచికిత్సా—ప్రదరరిపురసము. ♦—

శ్లో॥ రసంగంధంసీసంమృతమితి సమంతైస్తు రసాంజనంసమానం సర్వైస్సాన్యత్తు లితమపిలోధ్రం వృమరసైః। దినంపిష్టంనామ్నా ప్రదరరిపురేషోపహరతి ద్వివల్లఃక్షౌద్రేణ ప్రదరమపిదుస్సాధ్యమపిచ॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము శుద్ధిజేసిన గంధకము సీసభస్మము ఇవి సమభాగములు ఈమూడింటికి సమము రసాంజనము మొత్తమన్నిటితో సమము లొద్దుగచెక్క ఇటుల వీనిని ఖల్వములోనునిచి అడ్డసరపాకు రసముచేత బాగుగమర్దించి రెండు వల్లములప్రమాణము తేనెతో సేవించిన సర్వప్రదరములు హరించు. ఇది ప్రదరరిపురసము.

శ్లో॥ ససితంశైలనిర్యాసం। పీతంతండులవారిణా।
అసృగ్దరంనిహంత్యాశు। సుపర్ణఇవపన్నగాన్॥

తా॥ మూడయెత్తు శుద్ధిజేసిన శిలాజిత్తు పంచదార ఈరెంటిని బియ్యపుకడుగుతో నూరి త్రాగిన గరుత్మంతునిచే సర్పములు హతంబగుచందమున కుసుమరోగములు హతంబగును.

శ్లో॥ సిందూరంగోస్తనీక్షౌద్రైః। భక్ష్యేత్తేమాసపంచకం।
అసృగ్దరాస్థిప్రదరం। శామ్యతేనాత్రసంశయః॥

తా॥ కిసమిసుపండ్లు సిందూరము వీనిని తేనెతో మర్దించి మాత్రలుజేసి ఐదు మాసములు సేవించిన కుసుమరోగములు అస్థిస్రావము వీనిని నిస్సంశయముగ హరింపంజేయు.

—♦ ఋతుశూలచికిత్సా. ♦—

శ్లో॥ అభయాదీప్యకంహింగు। కృష్ణజీరకసైంధవం।
యవక్షారార్కమూలాని। వక్షాభావ్యోషమకుకం।
లశునంచసమాంశేన। చాగక్షీరేణపేషయేత్।

తత్క్షీరంపాయయేద్వంధ్యా। ఋతుకాలేచసేవయేత్।
రక్తశూలంయోనిశూలం। పిత్తశూలంతథైవచ।
మక్కల్లశూలకంచైవ। సర్వశూలంహరంపరం॥

తా॥ కరక్కాయలు ఓమము ఇంగువ నల్లజీలకఱ్ఱ సైంధవలవణము యవక్షారము జిల్లేడువేరుచెక్క గలిజేరు త్రికటుకములు గచ్చపలుకులు వెల్లుల్లిపాయలు వీనిని సమభాగములుగ గ్రహించి మేకపాలతోనూరి ఆవాలను వంధ్యయగు స్త్రీ ఋతుకాలమునందు సేవించిన యోనిశూల పిత్తశూల మక్కల్లశూల మొదలగు సర్వశూలలు హరించును.

## వంధ్యాపుత్రవతీకరణం.

శ్లో॥ జన్మవంధ్యాఃకాకవంధ్యాః। మృతవత్సాఃక్వచిస్త్రియః।
తాసాంపుత్రప్రాపణాయ। కథయామివిధింవరం॥

తా॥ వంధ్యాస్త్రీలు జన్మవధ్యయనియు కాకవంధ్యయనియు మృతవత్సయనియు మూడు విధముల జెప్పబడుదురు.

శ్లో॥ కృష్ణాపరాజితామూల। మజాక్షీరేణసంపిబేత్।
ఋతుస్నాతాత్రిధాయాతు। వంధ్యాగర్భధరాభవేత్॥

తా॥ నల్లవిష్ణుక్రాంతపువేరును మేకపాలతోనూరి ఋతుస్నానదినము మొదలు మూడుదినములు సేవించిన వంధ్యాస్త్రీ గర్భవతియగును.

శ్లో॥ శీతతోయేనసంపిష్య। శరపుంఖ్యాశ్చమూలకం।
పిబేద్గర్భధరానారీ। సావంధ్యాపతిసంగతః।

తా॥ చన్నీళ్లతో వెంపలివేరునునూరి సేవించి పతితోసంగమంబొనర్చిన గర్భవతియగును.



శ్లో॥ గోక్షురస్యచబీజంతు। పిబేన్నిర్గుండికారసైః।
త్రిరాత్రంపంచరాత్రంచ। వంధ్యాభవతిపుత్రిణీ॥

తా॥ ఏనుగుపల్లేరుయొక్క బీజచూర్ణమును వావిలిరసముతో మూడురోజులుగాని అయిదురోజులుగాని సేవించినవంధ్యా స్త్రీ పుత్రవతియగును.

## కాకవంధ్యాచికిత్సా.

శ్లో॥ పూర్వంపుత్రవతీయాసా। పశ్చాద్వంధ్యాభవేద్యది।
కాకవంధ్యా తుసాజ్ఞేయా। చికిత్సాతత్రకథ్యతే॥

తా॥ ప్రథమమున నొక సంతతి గలిగి తిరుగ సంతతిలేని స్త్రీ కాకవంధ్య యని జెప్పబడును.

శ్లో॥ విష్ణుక్రాంత సమూలంచ। పిష్ట్వామాహిషదుగ్ధకే।
మహిషీనవనీతేన। ఋతుకాలేచభక్షయేత్।
ఏవం సప్తదినంకుర్యా। త్పథ్యాయుక్తంచసేవయేత్।
సాగర్భంలభతేనారీ। కాకవంధ్యాసుశోభనం॥

తా॥ విష్ణుక్రాంతమును సమూలమును గేదె పాలతో నూరి ఋతుకాలమునందు ఏడుదినములు సేవించిన కాకవంధ్యా గర్భవతురాలగును. పథ్యము పాలు, అన్నము సేవించవలయును.

శ్లో॥ అశ్విన్యాం బోధివృక్షస్య। వందాకంగ్రాహయేద్బుధః।
గోక్షీరైః పానమాత్రేణ। వంధ్యా పుత్రవతీభవేత్॥

తా॥ అశ్వినీనక్షత్రమున రావి బదనికను తీసుకువచ్చి ఆవుపాలతోనూరి సేవించిన వంధ్యాస్త్రీ పుత్రవతురాలగును.

## మృతవత్సాచికిత్సా.

శ్లో॥ గర్భస్సంజాతమాత్రోవా। షష్ఠేమాసేచవత్సరే।
మ్రియతే ద్విత్రివర్షాది। ర్యస్యాస్సా మృతవత్సకా॥

తా॥ గర్భము గలిగినపక్షమునకుగాని, మాసమునకుగాని, వత్సరమునకుగాని గర్భముపోయినను లేక రెండు మూడు సంవత్సరములు పెరిగి మృతి జెందుచున్నను మృతవత్సా అనబడును.

శ్లో॥ గృహీత్వా లక్ష్మణామూలం। ఏకవర్ణాగవాంపయః।
పీత్వాసాలభతేగర్భం। దీర్ఘజీవీసుతోభవేత్॥

తా॥ లక్ష్మణమూలమును, ఏకవర్ణముగల ఆవుపాలతో సేవించిన దీర్ఘజీవముగల పుత్రుడు గలుగును.

శ్లో॥ వంధ్యా కర్కోటికాకందం। భృంగరాజేన పేషయేత్।
ఋతుకాలేత్ర్యహం పీత్వా। దీర్ఘజీవీసుతంలభేత్॥

తా॥ గొడ్డుఆగాకరదుంపను గుంటగలగర ఆకుతో నూరి ఋతుకాలమునందు మూడు దినములు సేవించిన దీర్ఘజీవముగల సంతతి జనించును.

## ఫలఘృతము.

శ్లో॥ మంజిష్ఠామధుకం కుష్ఠం। త్రిఫలాశర్కరాబలా।
మేదాపయస్యాకాకోలీ। మూలం చైవాశ్వగంధజం।
అజామోదాహరిద్రేద్వే। హింగుకం కటురోహిణీ।
ఉత్పలంకుముదంద్రాక్షా। కాకోల్యౌచందనద్వయం।
ఏతేషాం కార్షికైర్భాగైః। ఘృతప్రస్థంవిపాచయేత్।
శతావరీ రసంక్షీరం। ఘృతాద్దేయం చతుర్గుణం।
సర్పిరేతన్నరః పీత్వా। నిత్యం స్త్రీషువృషాయతే।
పుత్రాన్ జనయతే నారీ। మేధాఢ్యాన్ ప్రియదర్శనాన్।
యాచైవాస్థిరగర్భాస్యా। యావాజనయతేమృతం।
అల్పాయుషం వాజనయే। త్యాచకన్యాం ప్రసూయతే।



యోనిదోషేరజోదోషే। పరిస్రావేచశస్యతే।
ప్రజావర్ధనమాయుష్యం। సర్వగ్రహనివారణం।
నామ్నాఫలఘృతంహ్యేష। దశ్విభ్యాంపరికీర్తితం।

తా॥ నేయి ఒకప్రస్థము పాలునాలుగు ప్రస్థములు పిల్లితేగల రసము నాలుగు ప్రస్థములు మంజిష్ఠ యష్టిమధుకము చెంగల్వకోష్ఠు త్రిఫలములు చక్కెర ముత్తవపులగము మేధపాలగుమ్ముడు కాకోలి పెన్నేరుగడ్డ అజామోదము పసపు మానుపసుపు ఇంగువ కటుకరోహిణి తెల్లకలువ నల్లకలువ ద్రాక్ష కాకోలి క్షీరకాకోలి రక్తచందనము చందనము వీని ప్రత్యేక కర్షప్రమాణము కల్కముజేర్చి కాచి సిద్ధపరచిన ఘృతమును సేవించిన పురుషులకు వీర్యవృద్ధిగలుగును స్త్రీలు పుచ్చుకున్న బుద్ధివంతులు సుందరులుఅగు పుత్రులను కాంతురు మఱియు అస్థిరగర్భము మృతగర్భము అల్పాయుస్సంతతి కేవల స్త్రీసంతానము యోనిదోషము రజోదోషము స్రావముగలవారలకిది అమోఘముగానుపయోగించును మఱియు గ్రహబాధలను తొలగించును ఆయువును వృద్ధిజేయును ఇది అశ్వినీదేవతలచే చెప్పబడిన ఫలఘృతము ఈఘృతము స్త్రీలకు అమృతమువలె ప్రసిద్ధమైనది.

## గర్భవినోదరసము—గర్భిణీరోగచికిత్సా.

శ్లో॥ త్రిభాగంత్రికటుందేయం। చతుర్భాగంచహింగుళం।
జాతికోశలవంగంచ। ప్రత్యేకంచత్రికర్షకం।
సువర్ణమాక్షికంచైవ। ఫలార్ధంప్రక్షిపేద్బుధః।
జలేనమర్దయిత్వాథ। చణమాత్రావటీకృతా।
నిహంతిగర్భిణీరోగం। భాస్కరస్తిమిరంయథా॥

తా॥ త్రికటుకములు మూడుభాగములు శుద్ధిజేసిన ఇంగిలీకము

భాగములు జాజిమొగ్గలు లవంగములు ఇవి దినుసుకు మూడుకర్షములు శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము అర్ధఫలము ఇటుల వీనినెల్ల ఖల్వములో నునుచి నీళ్లతో మర్దించి సెనగగింజలంత మాత్రలుజేసి సేవించిన సూర్యునుదయించుటచే నంధకారము నశించుభంగి గర్భిణీరోగము హరించు.

### —♦ సుఖప్రసవము. ♦—

శ్లో॥ ఉత్తరాభిముఖం గ్రాహ్యం। శ్వేతగుంజీయమూలకం।
కట్యాంబధ్వావిముక్తంచ। గర్భపుత్రింతు తత్క్షణాత్॥

తా॥ ఉత్తరాభిముఖుడై తెల్ల గురువిందవేరును తీసుకువచ్చి, ప్రసవవేదనగల స్త్రీ యొక్క నడుముకు గట్టినయెడల సుఖముగా ప్రసవించును.

శ్లో॥ సమాతులుంగం మధుకస్యచూర్ణం। మధ్వాజ్యమిశ్రంప్రమదా
నిపీయ। యథావిహీనం ప్రసవంహఠేన ప్రాప్నోతినైవాత్రవికల్ప
బుద్ధిః॥

తా॥ మాదీఫలపువేరు చూర్ణమును, విష్ణుమధుకపు చూర్ణమును, తేనె నెయ్యితో మిశ్రముజేసి పుచ్చుకొనినయెడల సుఖప్రసవమగును.

శ్లో॥ కృష్ణావచాచాపి జలేన పిష్ట్వాసైరండతైలాఖిలు నాభిలేపాత్।
సుఖప్రసూతిం కురుతేంగనానాంనిపీడితానాం బహుప్రమాసైః॥

తా॥ పిపళ్ళు, వస, వీటిని ఉదకముతో నూరి ఆముదమువేసి గలిపి స్త్రీయొక్క నాభియందు లేపనముజేసినయడల సర్వోపద్రవములు నశించి సుఖప్రసవమగును.

శ్లో॥ ఆసురీహింగుసంసిద్ధం। కాంజికేనావలోపితం।



గర్భాశయేమృతంగర్భం। పాతయేత్పానయోగతః॥

తా॥ గర్భాశయమునందు శిశువు మృతిజెందనేని నల్లావాలు ఇంగువ వీనిని చూర్ణజేసి కాంజికమునందు గలిపి స్త్రీ పుచ్చుకొనిన మృతమైన శిశువుబయలు వెడలును.

### —♦ సూతికారోగ చికిత్సా—సూతికాహారరసము. ♦—

శ్లో॥ శుంఠ్యాభాగోభవేదేకో। ద్వౌభాగౌమరిచస్యచ।
పిప్పల్యాశ్చత్రిభాగంస్యా। దర్ధభాగం చరోమకం।
జాతికోశస్యభాగౌద్వౌ। ద్వౌభాగౌతుత్థకస్యచ।
సింధువారజలేనైవ। మర్దయేదేకయామతః।
మధునాసహభోక్తవ్యం। సూతికాతంకనాశనం॥

తా॥ శొంఠి ఒకభాగము, మిరియాలు రెండు భాగములు, పిప్పళ్ళు మూడుభాగములు, పాదరలవణము అర్ధభాగము, జాజిమొగ్గలు రెండుభాగములు, శుద్ధిజేసిన మైలతుత్థము రెండుభాగములు ఇటుల వీనిని ఖల్వములో నునుచి వావిలాకు రసముతో నొకఝామము మర్దించి, మాత్రలు జేసి, తేనెతో సేవించిన సూతికా రోగము హరించును.

### —♦ స్తన్యవృద్ధిః. ♦—

శ్లో॥ వనకార్పాసికేక్షూణాం। మూలం సౌవీరకేణవా।
విదారికందంసురయా। పిబేద్వాస్తన్యవర్ధనం॥

తా॥ అడవిప్రత్తి, చెరుకు, వీనివేళ్ళను నూరి కాంజికములో కలిపిగాని, లేక నేలగుమ్మిడి దుంపను మద్యముతోగాని సేవించిన చనుపాలు వృద్ధియగును.

శ్లో॥ భూమికూష్మాండమూలస్య। క్షీరపిష్టస్యయారసం।

పిబేత్సశర్కరం తస్యాః క్షీరం బహువివర్ధతే॥

తా॥ నేలగుమ్ముడుదుంపను పాలతో నూరి రసముపిండి, అందు శర్కర వైచి పుచ్చుకొనిన స్త్రీకి స్తన్యవృద్ధి యగును.

శ్లో॥ శతావరీక్షీరపిష్టా। పీతా స్తన్యవివర్ధనీ।
కవోష్ణంకణయాపీతం। క్షీరం క్షీరవివర్ధనం॥

తా॥ పిల్లితేగలు పాలతో నూరి పుచ్చుకొనినను లేక మందోష్ణమైన పాలలో పిప్పలిచూర్ణము వైచి పుచ్చుకొనినను క్షీరవృద్ధి యగును.

### —♦ బాలరోగచికిత్సా—బాలరసము. ♦—

శ్లో॥ పలంశుద్ధస్యసూతస్య। గంధకస్యపలంతథా।
సువర్ణమాక్షికస్యాపి। భాగార్ధంసంప్రకల్పయేత్।
తతఃకజ్జలికాంకృత్వా। లోహపాత్రమయేదృఢే।
కేశరాజస్యభృంగస్య। నిర్గుండ్యాస్స్వరసేనచ।
శుద్ధశిలామయేపాత్రే। లోహదండేనమర్దయేత్।
రాజికాంసదృశించైవ। వటికాంకారయేద్భిషక్।
ఏకైకాంవటికాంఖాదే। న్నాగవల్లీదళద్రవైః।
హంతిత్రిదోషసంభూతం। జ్వరం చైవసుదారుణం।
చిరజ్వరంచకాసంచ। సర్వవ్యాధిభవంతథా।
శిశూనాం రోగనాశాయ। శివేనపరికీర్తితః॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము పలపరిమాణము శుద్ధిజేసిన గంధకము పలపరిమాణము, శుద్ధిజేసిన హేమమాక్షికము అర్ధపలము ఇటుల వీనిని లోహఖల్వమునం దుంచి కజ్జలియగువరకు బాగుగ మర్దించి అనంతరమున రాతిఖల్వమునం దిడి నల్లగుంటగలగర, తెల్లగుంట



గలగర, వావిలి వీటిస్వరసముచేత మర్దించి ఆవాలవలె మాత్రిలు జేసి, ఒక్కొకమాత్రను తమలపాకు రసముతో నిప్పించిన జ్వరము త్రిదోషజ్వరము చిరకాలమునుండి విడువని జ్వరము, దగ్గు, శూల మొదలగు సర్వరోగములు హరించును. ఇది బాలరోగముల నిమిత్తము శివునిచే జెప్పబడెను.

### —♦ సర్వగ్రహధూపము. ♦—

శ్లో॥ యస్త్వామచూడవిహగో భయపార్శ్వపక్షపుచ్ఛైర్గవాజ్యసహితైః
కృతధూపనోంగే। ఆరభ్యజన్మదివసాద్దినసప్తకంహి బాలస్య తస్య
నకుతశ్చభీతిః॥

తా॥ కోడికి యిరుప్రక్కల యుండెడు రెక్కలు, తోక, ఆవునెయ్యి వీని నేకముగ జేర్చి, బాలుని జన్మదినము మొదలు యేడుదినములవరకు ధూప మిడిన గ్రహబాధ లన్నియు దొలుగును.

ఇతి బాలరోగచికిత్సా.

### —♦ కిన్నరీకరణం. ♦—

శ్లో॥ హారిద్రాచవచాకుష్ఠం। పిప్పలీచయవానికా।
మరిచంసైంధవంశుంఠీ। చైషాం చూర్ణంతుకారయేత్।
మధునాసహితం చూర్ణం। పేషయిత్వాశిలాతలే।
దినైశ్చసప్తభిశ్చైవ। భక్షితవ్యం నిరంతరం।
జాయతేసుస్వరః పుంసాం। కిన్నరైస్సహగీయతే।
యోగానాముత్తమోయోగః। దేవానామపిదుర్లభః॥

తా॥ పసపు, వస, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, వాము మిరియాలు సైంధవలవణము, శొంఠి వీనిని తేనెతో యేడు దినములు ఖల్వమున మర్దనజేసి నిత్యము సేవించుచుండిన కిన్నరస్వరముతో సమా

నమైన సుస్వరము గలుగును. ఈయోగము మిక్కిలి ఉత్తమమైనది.

శ్లో॥ విభీతకంకణాశుంఠీ। సైంధవంత్వక్సమం సమం।
గోమూత్రేణపిబే త్కర్షం। కిన్నరైస్సహగీయేతే॥

తా॥ తాడికాయ, పిప్పళ్ళు, శొంఠి, సైంధవలవణము, దాల్చినచెక్క, వీనిని సమభాగములుగ చూర్ణముజేసి గోమూత్రముతో కర్షప్రమాణము సేవించిన కిన్నరస్వరముతో సమానమైన సుస్వరము గలుగును.

శ్లో॥ జాతీపత్రకణాలాజా। మాతులుంగ దళం మధు।
ఫలం లేహ్యం భవేన్నాదః। కిన్నరాధికఏవచ॥

తా॥ జాపత్రి, పిప్పళ్ళు, పేలాలు, మాదీఫలపు చిగుళ్ళు వీనిని సమభాగములుగ నూరి తేనెతో సేవించిన కిన్నరస్వరముకన్న ఉత్తమస్వరము గలుగును.

## —♦ దేహరంజనం. ♦—

శ్లో॥ సకేశరోశీరశిరీషలోధ్రైః। శ్చూర్ణీకృతైరంగ విలేపనేన।
గ్రీష్మేనరాణాంనకదాపిదే హేఘర్మచ్యుతిస్స్యాదితి తిభోజరాజః॥

తా॥ కుంకుమపువ్వు వట్టివేళ్లు దిరిసెనపుచెక్క లొద్దుగచెక్క వీనిచూర్ణము దేహమునకు నలుగు పెట్టుకొనుటవల గ్రీష్మఋతువునందుగూడ శరీరమునందు చెమటబిందువులు స్రవించకయుండునని భోజుడు వచించె.

శ్లో॥ హరీతకీచందనముస్త నాగైరుశీరలోధ్రామ యరాత్రితుల్యైః।
స్త్రీపుంసయోర్ఘర్మజగాత్రగంధం వినాశయత్యాశువిలేపనేన॥

తా॥ కరక్కాయలు మంచిగంధము తుంగముస్తలు నాగకేసరములు వట్టివేళ్లు లొద్దుగ పసపు వీనిని సమభాగములుగ చూర్ణముజేసి స్త్రీపురుషులు శరీరమునకు నలుగు బెట్టుకొనినయెడల దుర్గంధము నశించు.

శ్లో॥ ఉశీరకృష్ణాగరుచంద నానిపత్రాంబుతుల్యాని సమానిపిష్ట్వా।
ఏతానిగాత్రేషువిలాసినీ నాం శ్రీఖండతుల్యం ప్రకరోతితుల్యం॥

తా॥ వట్టివేళ్లు కృష్ణాగరు మంచిగంధము ఆకుపత్రికము తుంగముస్తలు వీనిని సమభాగములుగనూరి స్త్రీశరీరమునకు లేపనముజేసుకొనినయెడల మంచిగంధముతో సమానమగు పరిమళముగలుగును.

## —♦ ముఖరంజనం. ♦—

శ్లో॥ సిద్ధార్థబీజద్వితయంతి లంచక్షారేణపిష్ట్వాపరిలిప్యవక్త్రం।
సప్తాహమాత్రేణ ముఖస్థనీలినిహంతి కృష్ణా మితిరంతిదేవః॥

తా॥ తెల్లావాలు, నువ్వులు, యవక్షారము వీనిని నూరి ముఖమునందు లేపనము జేసికొనిన యేడుదినములలో నీలికము నలుపువర్ణము హరించును.

శ్లో॥ యఃకంటకాక్ష శాల్మలి పాదపస్య। క్షీరేణపిష్ట్వాష్టదినంవిలిప్య।
గండప్రదేశేపిటికాస్త్ర్యహేణప్రయాంతినాశం పురుషస్యతన్వ్యాః॥

తా॥ బూరుగుచెట్టుయొక్క ముండ్లను పాలతో యెనిమిది దినములు మర్దనాజేసి ముఖమునకు మూడుదినములు లేపనము జేసుకొనిన స్త్రీకిగాని, పురుషునకుగాని ముఖమునందు లేచు పిటికలు హరించును.

శ్లో॥ కుంకుమంచందనం। లాక్షామంజిష్ఠామధుయష్టికా।
కర్షప్రమాణై రేతైస్తు। తైలస్యకుడవంపచేత్।
అజాక్షీరంతద్ద్విగుణం। శనైర్మృద్వగ్నినాపచేత్।
సమ్యక్పక్వంపంహ్యేతత్తు। న్ముఖం కాంతి ప్రసాదనం।

నీలికాపిటికావ్యంగా। నభ్యంగా దేవనాశయేత్।
నస్తరాత్రప్రయోగేణ। భవేత్కాంచన సన్నిభం।
కుంకుమాద్యమిదంతైలం। మశ్విభ్యాంనిర్మితంపురా॥

తా॥ కుంకుమపువ్వు, మంచిగంధము లక్కమంజిష్ఠ, యష్టి మధుకము వీనిని ప్రత్యేకము కర్షపరిమాణము కల్కముజేసి, తైలము ఒకకుడవము, మేకపాలు రెండు కుడవములు, వీనియందు పై కల్కములు గలిపి మందాగ్నిచే తైలము మిగులువరకు కాచి, ముఖమునకు లేపనము జేసుకొనినయెడల నీలికపిటికలు, వ్యంగము మొదలగునవి ఏడురాత్రిలలో హరించి ముఖమునకు సువర్ణకాంతి గలుగును. ఇది అశ్వినీ దేవతలచే చెప్పబడిన కుంకుమాదితైలము.

—♦ దంతదృఢీకరణం. ♦—

శ్లో॥ జాతీపత్రపునర్నవాగజకణాగోరంటకుష్ఠంవచాచవ్యంశుంఠిహరీతకీ
సమకృతంచూర్ణంముఖేధారయేత్।వాతఘ్నం క్రిమిదంతశూలక
ఫజం సర్వామయం నాశయేద్దుర్గంధాది సమస్తదోషశమనందంత
శ్చ వజ్రాయతే॥

తా॥ జాపత్రి, తెల్లగలిజేరు, ఏనుగపిప్పళ్లు, ములుగోరింట, చెంగలువకోష్టు, వస, చెవ్యము, శుంఠి, కరక్కాయ బెరడు, వీనిని సమభాగములుగ చూర్ణము చేసి దంతములయందు లేపనముజేసిన దంతవాతము, క్రిములు దంతశూల, చీము రక్తము గారుట దుర్గంధము, దంతములు కదలుట మొదలగు నుపద్రవము లన్నియు దొలంగి దంతములు వజ్రతుల్యము లగును.

—♦ కర్ణరోగనివారణం. ♦—

శ్లో॥ నాగరసైంధవమాగధిముస్తా హింగువచా లశునంతిలతైలం।
అర్కసుపక్వపలాశరసేన కర్ణరుజం బధిరం నిహంతి॥



తా॥ శొంఠి, సైంధవలవణము, పిప్పళ్ళు, తుంగముస్తలు, ఇంగువ, వస, వెల్లుల్లిపాయలు వీనిని సమభాగములుగ కల్కముజేసి, ఈకల్కమునకు నాలుగురెట్లు నువ్వులనూనె, నూనెకు నాలుగురెట్లు పండుజిల్లేడాకుల రసము, మోదుగచెక్క రసము, వీనినెల్ల నొకభాండమునందు వైచి, తైలము మిగులునట్లు కాచి చెవిలో బోసిన కర్ణరోగము, చెముడు హరించును.

—♦ మదనాది లేపము. ♦—

శ్లో॥ మదనసైంధవగుగ్గులు గైరికాజ్య మధువాలక పంకవిలేపనాత్।
పరిపుటితంత్వఖిలం చరణద్వయం వికచతామరసప్రతిమంభవేత్॥

తా॥ మంగకాయ, సైంధవలవణము, గుగ్గిలము, కావిరాయి వట్టివేరు వీనిచూర్ణములో నెయ్యి, తేనె గలిపి మర్దనజేసి, లేపనము జేసిన కాలి పగుళ్ళమాని తామరరేకులవలె మృదువుగనుండును.

—♦ శిరోరోగ నివారణం కేశరంజనంచ. ♦—

—♦ భృంగామలక తైలము. ♦—

శ్లో॥ భృంగంచామలకం ప్రస్థం। తైలం ప్రస్థంచపాదశః।
రోహిణీమధుకం కుష్ఠ। ముశీరం చందనోత్పలం।
ముస్తాజీరః కుమార్యైకం। ప్రాళితం మస్తునోద్వయం।
తైలం పక్వం కృతం సమ్య। క్సాంగశీతం సముద్ధరేత్।
శిరోభ్యంజననస్యాభ్యాం। శిరోరోగనివారణం।
అక్షిరోగమపస్మారం। కర్ణశూలం నివారయేత్।
ఉన్మాదంకఫరోగఘ్నం। సర్వరోగనివారణం।
కేశానాం భృంగసాదృశ్యం। దేహకాంతి వివర్ధనం।
సర్వరోగ వినిర్ముక్తం। నిత్యనాథేనభాషితం॥

తా॥ గుంటగలగరాకు రసము ఒకప్రస్థము, ఉసిరికపళ్ళ రసము ఒకప్రస్థము, నువ్వులనూనె ఒకప్రస్థము, కటుకరోహిణి, యష్టిమధుకము, చెంగల్వకోష్ఠు, వట్టివేళ్ళు, మంచిగంధము, కలువపుంపలు, తుంగముస్తలు, జీలకఱ్ఱ వీనికల్కము, కాలుప్రస్థము, కలుబంద రసము ఒకప్రస్థము, పెరుగుమీఁద నీళ్ళు రెండు ప్రస్థములు, వీనినెల్ల నొక భాండమునందు వైచి, తైలపక్వముగ గాచి, శిరోభ్యంజనము జేసినయెడల శిరోరోగము, నేత్రరోగము, అపస్మారము, కర్ణశూల, ఉన్మాదము, కఫరోగము మొదలగు సర్వరోగములు హరించుటయే గాక కేశములకు నలుపు దేహమునకు కాంతి గలుగును. ఈభృంగామలకతైలము నిత్య నాథునిచే చెప్పబడెను.

శ్లో॥ త్రిఫలాలోహచూర్ణంతు। వారిణాపేషయేత్సమం।
ద్వయోస్తుల్యేనతైలేన। పచేన్మృద్వగ్నినాక్షణం।
తైలతుల్యే భృంగరసే। తత్తైలంతువిపాచయేత్।
స్నిగ్ధభాండగతం భూమౌ। స్థితంమాసాత్సముద్ధరేత్।
సప్తాహంలేపయేద్వేష్ట్య। కదళ్యాశ్ఛదలైశ్శిరః।
నిర్వాతే క్షీరభోజీస్యా। త్క్షాళయేత్త్రిఫలాజలైః।
నిత్యమేవం ప్రకర్తవ్యం। సప్తాహాద్రంజనంభవేత్।
యావజ్జీవంనసందేహః। కచాస్స్యుర్భ్రమరోపమాః॥

తా॥ కరక్కాయలు తాడికాయలు ఉసిరికాయలు లోహచూర్ణము వీనిని సమభాగములుగ ఉదకముతోనూఱి వీనినన్నిటికి సమముగ నల్లనువ్వులనూనెజేర్చి కొంచెముపచనముచేసి నూనెతో సమము గుంటగలగరరసముపోసి తైలపక్వముగకాచి భూమియందుపాతి నెల రోజులు ఉంచి అనంతరమునతీసి శిరస్సునకు లేపనముజేసి అరటియాకుళ్ళచే శిరస్సును చుట్టవలయును అలాచుట్టుకొని గాలిలేని ప్రదేశము నందుండి పాలతో అన్నమును భుజింపవలయును ప్రతిదినము త్రిఫల కషాయచేత తలరుద్దుకొనుచుండవలయును ఇటుల ఏడుదినములుచేసిన యడల యావజ్జీవము వెంట్రుకలు తుమ్మెదవలె నల్లనిరంగు గలిగి యుండును.



శ్లో॥ త్రిఫలాలోహచూర్ణంతు। నీలీభృంగీసమూలకం।
ఏతచ్చూర్ణమిడామూత్రై। దినమేకంవిభావయేత్।
తేనైనమర్దయేచ్ఛీర్షం। రంజతేభ్రమరోపమం।
త్రిదినంలేపయేచ్ఛీర్షం। ద్విమాసంకేశరంజనం॥

తా॥ త్రిఫలములు లోహచూర్ణము నీలియాకురసము గుంటగలగరాకురసము వీనిని మేకమూత్రములో గలిపి శిరస్సునకు లేపనముజేసినయడల వెంట్రుకలు నల్లగానుండును ఇటుల మూడుదినములు చేసిన యడల రెండుమాసములు మాత్రము నల్లగాయుండును.

### —♦ లోమశాతనం. ♦—

శ్లో॥ హరితాళసుధాలేపం। కృత్వాలేపన్యసవ్యోహారిణః।
నిపతంతికేశనిచయాః కౌతుకమిదమద్భుతంకురుతే।

తా॥ హరిదళము సున్నము వీనిని జలముతోనూఱి లేపనముజేసి నీటితోకడిగిన వెంట్రుకలు శీఘ్రముగ రాలిపోవును అద్భుతము.

శ్లో॥ రంభాజలైస్సప్తదినం విభావ్యభస్మానికంబోర్మసృణానిపశ్చాత్।
తాళేనయుక్తానివిలేపనంతు రోమాణినిర్మూలయతిక్షణేన॥

తా॥ శంఖభస్మమును ఏడుదినములు అరటిదుంపరసముచేత భావనజేసి తాళకముగలిపి లేపనముజేసిన రోమములు క్షణకాలములో రాలిపోవును.

శ్లో॥ తాళకంశంఖచూర్ణంతు। మంజిష్ఠాభస్మకింశుకం।
సమభాగప్రలేపేన। రోమఖండనముత్తమం॥

తా॥ తాళకము శంఖభస్మము మంజిష్ఠా మోదుగబూడిద వీనిని నీళ్లనూరి లేపనముజేసినయడల రోమములు రాలిపోవును ఇది ఉత్తమ యోగము.

—♦ మేహరోగచికిత్సా—చంద్రప్రభాది గుటికలు ♦—

శ్లో॥ చంద్రప్రభాచావముస్తా। భూనింబసురదారవః।
హరిద్రాతివిషాదార్వీ। పిప్పలీమూలచిత్రకౌ।
ధాన్యకంత్రిఫలాచవ్యం। విడంగంగజపిప్పలీ।
సువర్ణమాక్షికంవ్యోషం। ద్వౌక్షారౌలవణత్రయం।
ఏతానిటంకమానాని। సంగృహ్ణీయాత్పృథక్పృథక్।
ద్వికర్షంహతలోహం। స్యాచ్చతుష్కర్షాసితాభవేత్।
శిలాజత్వష్టకర్షంస్యా। దష్టకర్షాశ్చగుగ్గులోః।
విధినాయోజితైరేతైః। కర్తవ్యాగుటికాశుభా।
చంద్రప్రభాదర్విఖ్యాతా। సర్వరోగప్రణాశినీ।
నిహంతివింశతిమేహాన్। కృచ్ఛ్రమష్టవిధంతథా।
చతస్రశ్చాశ్మరీస్తద్వ। న్మూత్రాఘాతత్రయోదశ।
అండవృద్ధింపాండురోగం। కామాలాంచహలీమకం।
శ్వాసంకాసంతథాకుష్ఠ। మగ్నిమాంద్యమరోచకం।
వాతపిత్తకఫవ్యాధిం। బల్యావృష్యారసాయనీ॥

తా॥ కచ్చూరములు, వస, తుంగముస్తలు, నేలమ్ము, దేవదారు, పసపు, అతివస, మానుపసపు, పిప్పలిమూలము, చిత్రమూలము, ధనియాలు, త్రిఫలములు, చెవ్యము వాయువిడంగములు, ఏనుగపిప్పళ్లు



శుద్ధిజేసిన సువర్ణమాక్షికము, త్రికటుకములు, సజ్జాక్షారము, యవక్షారము, పంచలవణములు ఇవి ప్రత్యేకము. టంకప్రమాణము లోహభస్మము రెండు కర్షములు, పంచదార నాలుగు కర్షములు శుద్ధశిలాజితు ఎనిమిదికర్షములు, శుద్ధిజేసిన గుగ్గిలము ఎనిమిది కర్షములు, వీనిని బాగుగ మర్దించి రెండుమాషముల ప్రమాణము గుటికలుజేసి సేవించిన ఇరువదిమేహములు, మూత్రకృచ్ఛ్రములు, మూత్రఘాతములు, అండవృద్ధి, పాండురోగము, కామిల, హలీమకము శ్వాసకాస, కుష్ఠుమందాగ్ని, అరోచకము మొదలగు సర్వరోగములు వాతపిత్తకఫరోగములు హరించును. చంద్రప్రభాదిగుటికలు అని చెప్పబడును.

—♦ పంచాననవటికలు. ♦—

శ్లో॥ చిత్రకం గంధపాషాణం। త్ర్యూషణం పారదం విషం।
త్రిఫలాముస్తకంచైషాం। శ్లక్ష్ణచూర్ణీకృతం సమం।
గుంజానుమానకాంతాంతు। ప్రాతరేకాంచభక్షయేత్।
అష్టాదశవిధంకుష్ఠం। వాతగుల్మంసశూలకం।
వాతరోగం కఫం సర్వం। ప్రమేహాశ్మరికృచ్ఛ్రజం।
ప్లీహానం రాజరోగంచ। వహ్నిసాదమరోచకం।
త్వరితంహంతి చాభ్యాసా। జ్వరఘ్నీసంప్రకీర్తితా।
పంచాననవటీహ్యేషా। రోగాణాం క్షయకారిణీ॥

తా॥ చిత్రమూలము, శుద్ధిజేసిన గంధకము, త్రికటుకము, శు శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన నాభి, త్రిఫలములు, తుంగముస్తలు, వీనిని మెత్తగా చూర్ణము జేసి, గుంజాప్రమాణము గుటికలు చేసి ప్రతఃకాలమున నొక్కొకమాత్ర చొప్పున సేవించుచున్నయెడల

అష్టాదశకుష్ఠులు, వాతగుల్మము, శూల, వాతరోగము, కఫము ప్రమేహములు, అశ్మరి, మూత్రకృచ్ఛ్రములు, ప్లీహక్షయ, అగ్నిమాంద్యము, అరోచకము, జ్వరము మొదలగు సర్వరోగములు హరించు. ఇవి పంచానన గుటికలనబడును.

—♦ వంగరాజీయం. ♦—

శ్లో॥ రసమేకం త్రయం వంగం। వంగతుల్యంచ గంధకం।
కుమార్యాస్స్వరసేనైవ। మర్దయేద్దివసద్వయం॥
కాలుకాయంత్రకేపాచ్యం। చతుర్యామంభిషగ్వరైః।
గ్రహణీంమధుమేహంచ। శుక్లమేహం నివారయేత్।
అనుపానవిశేషేణ। ప్రమేహాన్ వింశతింజయేత్।
ధాతుపుష్టి కరంచైవ। ప్రసిద్ధం వంగరాజియం॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము ఒకపాలు, శుద్ధిజేసిన తగరము మూడుపాళ్లు, శుద్ధిజేసిన గంధకము మూడుపాళ్లు, ఇటుల వీనిని కలబంద రసముచేత రెండుదినములు బాగుగ మర్దించి వాలుకాయంత్రమున నాలుగు ఝాములు వండి, సాంగశీతలమున దీసి అనుపాన విశేషములతో సేవించిన గ్రహణి, మధుమేహము, శుక్లమేహము మొదలగు సర్వమేహములు హరించును. ధాతుపుష్టి గలుగజేయును. ఇది వంగరాజియమని చెప్పబడును.

—♦ వంగేశ్వరరసము. ♦—

శ్లో॥ వంగంకాంతంచగగనం। హేమపుష్పసమంసమం।
కుమారీరసతోభావ్యం। సప్తవారంభిషగ్వరైః।
ఏషవంగేశ్వరోనామ। ప్రమేహాన్ వింశతింజయేత్।
మూత్రకృచ్ఛ్రంసోమరోగం। పాండురోగంమహాశ్మరీం॥

తా॥ వంగభస్మము కాంతభము అభ్రకభస్మము ఉమ్మెత్త



పువ్వులు వీనిని కలుబందరసముతో నేడుభావనలుజేసి సేవించిన మేహములు మూత్రకృచ్ఛ్రము సోమరోగము పాండురోగము అశ్మరి హరించు ఇది వంగేశ్వరరసము.

శ్లో॥ రసస్యభస్మనాతుల్యం। వంగభస్మప్రకల్పయేత్।
అస్యగుంజాద్వయంహంతి। మేహాన్ క్షౌద్రసమన్వితం॥

తా॥ రసభస్మము వంగభస్మము వీటిని సమభాగములుగ గలిపి రెండు గురుగింజలప్రమాణము తేనెతో సేవించిన సర్వమేహములు హరించు.

—♦ మేహవ్రణచికిత్సా. ♦—

శ్లో॥ అరుష్కరాఖ్యబీజాని। చాతుర్జాతంసమంతథా।
రసభస్మతదర్ధంచ। గంధకంక్షౌద్రమర్దితం।
ఖాద్యంఘృతేననిష్కార్ధం। ప్రశామ్యతిమహావ్రణః।
కుష్ఠాన్యర్శాంసిమేహాంశ్చ। మందాగ్నిముదరాణిచ॥

తా॥ జీడిపలుకులు ఏలకులు దాల్చినచెక్క ఆకుపత్రికము నాగకేసరములు ఇవిసమభాగములు వీనికర్ధభాగము రసభస్మము శుద్ధిజేసిన గంధకము ఇటులవీనినెల్ల ఖల్వములోనునుచి తేనెతో బాగుగ మర్దించి అర్ధనిష్కప్రమాణము మాత్రలుజేసి యందొకదానిని సాయం ప్రాతఃకాలముల నొకమాసమువరకు సేవించుచున్న మేహవ్రణములు కుష్ఠువు అర్శస్సు మేహము మందాగ్ని ఉదరము హరించు పథ్యము చప్పిడిఅన్నము ఆవుపాలు ఆవుమజ్జిగ వీనిని సేవింపవలయును.

—♦ గ్రంధిచికిత్సా. ♦—

శ్లో॥ దంతీచిత్రకమూలత్వక్। స్నుహ్యార్కపయసీగుడః।
భల్లాతకాస్థికాసీసం। లేపోభింద్యాచ్ఛిలామపి॥

తా॥ దంతిమూలము చిత్రమూలము జెముడుపాలు జిల్లేడు పాలు బెల్లము నల్లజీడిగింజలలోనిపప్పు అన్నభేది వీనినినూరి లేపనము జేసిన యడల శిలాదృశములైన గ్రంధులు పగిలిపోవు.

శ్లో॥ స్వర్జికామూలకక్షారః। శంఖచూర్ణసమన్వితః।
పరిలేపోవిహితస్తీక్ష్ణో। హంతిగ్రంధ్యర్బుదాదికాన్॥

తా॥ సజ్జక్షారము శంఖచూర్ణము గలిపి నీళ్లతోనూరి లేపనము చేసినయడల గ్రంధులు అర్బుదము మొదలగునవి హరించును.

## —♦ ఉపదంశరోగచికిత్సా. ♦—

శ్లో॥ బాలపథ్యాపలైకంచ। తుత్థంశాణమితంతథా।
నింబుద్రవేణసంమర్ద్య। దృఢంసప్తదినానివై।
గుటికాంచణకప్రాయాం। ఛాయాశుష్కాంతుకారయేత్।
శీతోదకానుపానేన। నిత్యమేకాంప్రదాపయేత్।
ఘస్రాణామేకవింశత్యా। ముచ్యతేతూపదంశతః।
శాలిగోధుమముద్గాశ్చ। గోసర్పిఃపథ్యమీరితం॥

తా॥ కరకపిందెలు పలప్రమాణము శుద్ధిజేసిన మైలతుత్థము శాణప్రమాణము ఇటుల వీనిని నిమ్మపండ్లరసముతో ఏడుదినములు మర్దించి సెనగగింజలంత మాత్రలుజేసి నీడనెండించి శీతోదకముతో ఇరువదొకదినము సేవించిన ఉపదంశముహరించును దీనియందు వరి బియ్యపు వంటకము గోధూమాన్నము పెసలు ఆవునెయ్యి అనువానిని పథ్యముగ నుపయోగించుకొన వలయును.

## —♦ పారదాదలేపనము. ♦

శ్లో॥ పారదంగంధకంతాళం। దరదంచమనశ్శిలాం।
పృదక్కర్షంద్వికర్షంచ। ముద్దారంశంఖజీరకం।



విధాయకజ్జలీంశ్లక్ష్ణాం। మర్దయేత్సురసాద్రవైః।
ఛాయశుష్కాంతతఃకృత్వాపునరున్మత్తజద్రవైః
విమర్ద్యాథవటీకార్యా। హ్యుపదంశేప్రయోజయేత్।
గోఘృతేనప్రలేపోయం। వ్రణానాంరోపణేహితః।

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసినగంధకము శుద్ధిజేసిన తాళకము శుద్ధిజేసిన ఇంగిలీకము శుద్ధిజేసిన మణిశిల ఇవిదినుసునకొక్కొక కర్షము మరదారుసింగు సీమరాతినార ఇవిదినుసునకు రెండుకర్షములు ఇటుల వీనిని ఖల్వములోనుంచి కాటుకవలెనూరి పిదప తులసియాకురసముతో మర్దించి నీడనెండించి మరల ఉమ్మెతాకురసముతో మర్దించి ఉండజేసి ఆవునేతితోచాది లేపనముజేసిన ఉపదంశము హరించుటయే గాక వ్రణము మాంసపూరితంబగు.

## —♦ ఫిరంగఘ్నరసము. ♦—

శ్లో॥ పారదఃకర్షమాత్రస్స్యా। త్తావన్మాత్రంతుగంధకం।
తావన్మాత్రస్తుఖదిర। స్తేషాంకుర్యాత్తుకజ్జలీం।
రజనీకేశరంత్ర్యూట్యా। జీరయుగ్మంయవానికా।
చందనద్వితయంకృష్ణా। వాంసీమాంసీచపత్రకం।
అర్ధకర్షమితంసర్వం। చూర్ణయిత్వాచనిక్షిపేత్।
తత్సర్వంమధుసర్పిభ్యాం। ద్విఫలాభ్యాంపృథక్పృథక్।
మర్దయేదథతత్ఖాదే। దర్ధంకర్షమితంనరః।
వ్రణఃఫిరంగరోగోత్థ। స్తస్యావశ్యంవినశ్యతి।
అన్యోప్యచిరజాతోపి। ప్రశామ్యతిమహావ్రణః।
ఏతద్భక్షయతశ్శోధో। ముఖస్యాంతర్నజాయతే।
వర్జయేదత్రలవణ మేకవింశతివాసరాన్।

ఘృతయుక్తామధోశుష్కాం। భక్షయేత్కరపట్టికాం॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము కర్షము శుద్ధిజేసిన గంధకము కర్షము కవిరి కర్షము వీనిని కజ్జలిగనూరి పసపు కుంకుమపువ్వు ఏలకులు సన్నఏలకులు తెల్లజీలకర్ర నల్లజీలకర్ర అజామోదము చందనము రక్తచందనము పిప్పళ్లు వంశలోచనము జటామాంసి ఆకుపత్రికము వీనినన్నిటిని అర్ధకర్షపరిమాణముజేర్చి తేనె రెండుపలములు ఆవునెయ్యి రెండుపలములు కలిపిమర్దించి అర్ధకర్షపరిమాణము సేవించవలయును ఇటుల ఇరువదొకదినము సేవించిన వ్రణము ఫిరంగిరోగము చాలాకాలమునుండి మానినవ్రణములు అన్నిహరించు దీనిని సేవించునపుడు ఉప్పు పులుపు మొదలగు పదార్థములు వర్జించి ఆవునెయ్యి ఆవుపాలు ఆవుమజ్జిగ పాతబియ్యము అన్నము సేవింపవలయును.

## —♦ భల్లాతకయోగము. ♦—

శ్లో॥ పక్వాన్భల్లాతకాంశ్చైవ। మృదువాతేనపాతితాన్।
ఆనీయవిధినాకుట్యా। తద్దూరీకృతమూర్ధజాన్।
ఘృతేనపాణింసంలిప్య। సగుడంమృదుపేషయేత్।
మాషమాత్రపరిమాణేన। వటీకార్యాప్రయత్నతః।
శుద్ధఘృతంసమానీయ। ముఖేసంలిప్యపాయయేత్।
వటికాంభక్షయిత్వాథ। ఘృతానుపానమాచరేత్।
సాయంప్రాతశ్చసంభుజ్య। లవణాదీన్పరిత్యజేత్॥
నిరోగోబలవాన్ధీమాన్। మాసైకేనభవిష్యతి।
ఘృతేనభక్షయేదన్నం। వాతాతాపంపరిత్యజేత్।
ఉపదంశప్రమేహార్శః। ఫింగాశ్చైవదారుణాః।
వాతవ్యాధిస్తథాచైవం। నశ్యంతినాత్రసంశయః।



విరేచనంపురాకృత్వా। పశ్చాదేనంప్రభక్షయేత్॥

తా॥ బాగుగపండి వాయువుచేత రాలునట్టి జీడిగింజలను తీసుకువచ్చి ముచ్చికలను కత్తితోనరికి తీసివేసిన ఆగింజలను బెల్లమును నేతిని హస్తమునకు వ్రాసుకుని బాగుగ నూరి మాషప్రమాణము వటికలుజేసి ప్రాతఃకొక మాత్ర చొప్పున పుచ్చుకొనవలయును. మాత్ర పుచ్చుకొనుటకు ముందు కొంచెము నేయి నోటిలో వేసుకొని మాత్ర మ్రింగి అనంతరము కొంచెము నేయి పానము చేయవలయును. ఇటుల నొకమాసము చేసినయెడల ఉపదంశము, ఫిరంగిరోగము, ప్రమేహ అర్శస్సు, వాతము మొదలగు సర్వరోగములు హరించి బలము బుద్ధి బలము గలుగజేయును. ఈఔషధమును సేవించుటకు ముందుగా విరేచనౌషధము సేవించి, తదనంతర మీ యౌషధమును సేవింపవలయును.

శ్లో॥ శోపచీనీ భవం చూర్ణం। శాణమానంసమాక్షికం।
ఫిరంగవ్యాధినాశాయ। భక్షయేల్లవణంత్యజేత్॥

తా॥ ఫిరంగిచెక్క చూర్ణము శాణప్రమాణము తేనెతో సేవించుచున్నయెడల ఫిరంగిరోగములుపోవును. పథ్యము చప్పిడి.

## — ♦ మలామా. —

శ్లో॥ తుత్థంసిక్థంచకాంపిల్లం। సిందూరం మృతమృశ్మకం।
పూగీఫలంచ ఖర్జూరం। భర్జితంశాణమాత్రకమ్।
కర్పూరంచ వేదగుంజా। సర్వంసంమేలయేద్బుధః।
ఏకోత్తరశతం ధౌతే। నవనీతే విమేలయేత్।
ఉపదంశ ఫిరంగఘ్నం। లేపనంపరమోత్తమం।
అనుభూతశ్చయోగోయం। యోగేషుప్రవరోమతః॥

తా॥ శుద్ధిజేసిన మైలతుత్థము మైనముకంపిల్లము గంగసిందూరము, మురదారుచిన్ని పోకచెక్కలు, ఖర్జూరము, ఇవి ప్రత్యేకము శాణప్రమాణము. రసకర్పూరము నాలుగు గుంజెలెత్తు. ఇటులవీనిని వెన్నతో నూటొకపర్యాయములు భావనజేసి మర్దనజేసి లేపనము జేసినయెడల ఉపదంశము, ఫిరంగిరోగములు హరించును. ఇది మిక్కిలి ఉత్తమమైనది. ఇతి మేహరోగచికిత్సా.

—♦ వాజీకరణాధికారః—నారసింహచూర్ణము. ♦—

శ్లో॥ శతావరీరజఃప్రస్థం। ప్రస్థంగోక్షురకస్యచ।
వారాహ్యావింశతిఫలం। గుడూచ్యాఃపంచవింశతిః।
భల్లాతకానాం ద్వాత్రింశ। చ్చిత్రికస్యదశైవతు।
తిలానాంశోధితానాంచ। ప్రస్థందద్యాత్సుచూర్ణితం।
త్రిఫలస్యఫలాన్యష్టౌ। శర్కరాయాశ్చసప్తతిః।
మాక్షికంశర్కరార్ధేన। మాక్షికార్ధేనవైఘృతం।
శతావరీసమందేయం। విదారీకందజంరజః।
ఏతదేకీకృతంచూర్ణం। స్నిగ్ధభాండేనిధాపయేత్।
ఫలార్ధముపభుంజీత। యథేష్టంచాస్యభోజనం।
మాసైకముపయోగేన। జరాంహం తిరుజామపి।
వలీపలితఖాలిత్య। మేహపాండ్వాదిపీనసాన్।
హంత్యష్టాదశకుష్ఠాని। తథాష్టావుదరాణిచ।
భగందరంమూత్రకృచ్ఛ్రం। గృధ్రసీంసహలీమకం।
క్షయంచైవ మహాశ్వాసాన్। పంచకాసాన్ సుదారుణాన్।
అశీతివాతజాన్రోగాన్। చత్వారింశచ్చపైత్తికాన్।
వింశతిశ్లేష్మకాంశ్చైవ। సంసృష్టాన్ సన్నిపాతికాన్।



సర్వానర్శోగదాన్హంతి। వృక్షమిందాత్రశనిర్యథా।
వీర్యవాన్రమతేనార్యాం। దశవారంనిరంతరం।
పుత్రాన్సంజనయేద్ధీమాన్। నరసింహనిభాం స్తథా।
నారసింహమిదంచూర్ణం। సర్వరోగహరంపరం॥

తా॥ పిల్లితేగలచూర్ణము ఒకప్రస్థము ఏనుగుపల్లేరుకాయల చూర్ణము ఒకప్రస్థము నేలతాడిచూర్ణము ఇరువదిఫలములు తిప్పసత్తు ఇరువదిఅయిదుఫలములు శుద్ధిజేసిన నల్లజీడిగింజలచూర్ణము ముప్పది రెండుఫలములు చిత్రమూలచూర్ణము పదిఫలములు నువ్వుపప్పు చూర్ణము ఒకప్రస్థము త్రిఫలములచూర్ణము ఎనిమిది ఫలములు శర్కర డెబ్బదిఫలములు తేనె ముప్పదిఅయిదుఫలములు తేనెలోసగము ఆవునెయ్యి నేలగుమ్మడిచూర్ణము ఒకప్రస్థము వీనినేకముజేసి నేతితోమాగిన కుండయందు భద్రపరచి అందు అరఫలము చొప్పున ఒకమాసము ఇచ్ఛాపథ్యముతో భుజించిన ముదిమిరోగము వలీపలితములు మేహము పాండువు పీనస అష్టాదశకుష్ఠులు ఎనిమిది విధములగు ఉదరములు భగందరము మూత్రకృచ్ఛ్రము గృధ్రసి హాలీమకము క్షయ పంచకాసములు శ్వాస ఎనుబదివాతములు నలుబదిపైత్యములు ఇరువది శ్లేష్మరోగములు సన్నిపాతములు మొదలగు రోగములు హరించుటయేగాక మిక్కిలి వీర్యవృద్ధియుగలుగును మఱియు నారసింహునితో సమానమగు కొమాళ్లు గలుగుదురు ఈచూర్ణము సర్వరోగములు హరించుటయందు కడుప్రసిద్ధిజెందినది దీనిని నారసింహచూర్ణమని యందురు.

—♦ కామేశ్వరమోదకలు. ♦—

శ్లో॥ సమ్యగ్మారితమభ్ర కంకటుఫలం కుష్ఠాశ్వగంధా వచామేధీ

మోచరసో విదారిముసలీగోక్షూరకేక్షూరకం। రంభాకందశతావరీ
హ్యాజముదామాషాస్తిలాధాన్యకం యష్టీనాగబలాకచూరమదనం
జాతీఫలం సైంధవం॥
భార్గీకర్కటశృంగికాత్రికటుకం ద్వే జీరకేచిత్రకంచాతుర్జాతపునర్న
వాగజకణాద్రాక్షాశతీవాలకం। శాల్మల్యంఘ్రిఫలత్రికంకపిభవం
బీజంసమంచూర్ణయేచూర్ణాంశా విజయాసితా ద్విగుణితామ
ధ్వాజ్యమిశ్రింతుతత్। కర్షార్థాంగుళికాంవిలేహ్యమధవాకృత్వా
చతత్సేవయేత్పేయాక్షీర సితానువీర్యకరణేస్తంభేప్యలంకామినాం।
రామావశ్యకరః సుఖాతిసుఖదఃప్రౌఢాంగనాద్రావకః। క్షీణేపుష్టి
కరః క్షయక్షయకరోనానామయధ్వంసకః। నిత్యానందకరోవిశేష
కవితా వాచావిలాసోద్భవంధత్తే సర్వగుణం మహాస్థిరవయోద్యా
నావధానేప్యలం। అభ్యాసేననిహంతిమృత్యుపలితం కామేశ్వరోవ
త్సరాత్సర్వేషాంహిత కారకోనిగదితః శ్రీనిత్యనాథేనవై॥

తా॥ అభ్రకసిందూరము, కాయఫలము, చెంగలువకోష్ఠు, పెన్నేరు, వస, మెంతులు, బూరుగుజిగురు, నేలగుమ్మిడి, నేలతాడి, పల్లేరుకాయల చూర్ణము, గొబ్బిగింజలు, అరటిదుంప, పిల్లితేగలు, అజామోదము, మినుములు, నువ్వులు, ధనియాలు, యష్టిమధుకము, పెదముత్తువపులగము, కచ్చూరములు, ఉమ్మెత్తగింజలు, జాజికాయ, సైంధవలవణము, గంటుభారంగి, కర్కాటకశృంగి, త్రికటుకములు, తెల్లజీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, చిత్రమూలము, చాతుర్జాతకములు, (ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, దాల్చినచెక్క,) తెల్లగలిజేరు, ఏనుగుపిప్పళ్లు, ద్రాక్షపళ్ళు, కచ్చూరములు, కురువేరు, బూరుగవేరు, త్రిఫలములు, దూలగుండవిత్తులు, వీనిని సమభాగములుగ



చూర్ణించి, యీచూర్ణమునకు సమము శుద్ధిజేసిన గంజాయి చూర్ణము, ఈచూర్ణములకు రెండురెట్లు పంచదార జేర్చి, తేనె, నెయ్యితో కలిపి, మాత్రగాజేసి, అరతులము చొప్పున సేవించి, పాలు, శర్కర గలిపి త్రాగిన వీర్యవృద్ధి, వీర్యస్తంభన, స్త్రీవశ్యము, అతిసుఖము, స్త్రీద్రావణము, పుష్టి, బలము శరీరపుష్టి, సర్వరోగ నివారణము గలుగజేయుటయేగాక, అధికానందము, కవిత్వము, వాచాలత్వము, మొదలగుగుణములు, వయస్థాపనము, వలీపలితనాశనము గావించు సర్వజనహితము నిమిత్తము, శ్రీనిత్యనాధునిచే ఈకామేశ్వర వటికలు జెప్పబడియె.

శ్లో॥ శర్కరాయాస్తులైకాస్యా। దేకాగవ్యస్యసర్పిషః।
ప్రస్థంవిదార్యాశ్చూర్ణస్య। పిప్పల్యాః ప్రస్థపవచ।
అర్ధాఢంకంతుగాక్షీర్యాః। క్షౌద్రిస్యాభిసవస్యచ।
తత్సర్వంమిశ్రితంతిష్ఠే। న్మార్తికేఘృతభాజనే।
మాత్రామగ్నిసమంతస్య। ప్రాతఃకాలేప్రయోజయేత్।
ఏషవృష్యపరోయోగః। కంఠ్యోబృంహణఏవచ॥

తా॥ పంచదార 400 తులములు, ఆవు నెయ్యి 4000 తులములు, నేలగుమ్మిడిచూర్ణము 64 తులములు, పిప్పలి చూర్ణము 64 తులములు, తవాక్షీరి 128 తులములు, తేనె 128 తులుములు, వీని నన్నిటిని నేకముజేసి, నేతితో మాగిన కుండయందుంచి అగ్నిబలానుసారముగ ప్రాతఃకాలమున సేవించిన మిక్కిలి వీర్యవృద్ధి, ధాతుపుష్టి, కంఠశోధన మొదలగు సుగుణము లిచ్చును.

—♦ వీర్యస్తంభనకు—కామేశ్వరగుటికలు. ♦—

శ్లో॥ జాతీఫలంచ సౌరాష్ట్రీ। కృష్ణధత్తూరబీజకం।

జాతీపుష్పమహిఃఫేనం నాగంహింగుళమేనచ।
ఏతానిసమభాగాని। ఖసకాథేనమర్దయేత్।
గుంజామాత్రాంచవటికాం। సితయాసహభక్షయేత్।
నామ్నాకామేశ్వరప్రోక్తః। పరమానందకారకః।
వీర్యస్తంభకరీహ్యేషా। బలకామవివర్ధినీ॥

తా॥ జాజికాయ, అక్కలకఱ్ఱ, శుద్ధిజేసిన నల్లఉమ్మెత్తగింజలు, జాపత్రి, నల్లమందు, సీసభస్మము, శుద్ధిజేసిన ఇంగిలీకము, వీనిని సమభాగములుగ చూర్ణించి, గసగసాలకషాయముచే మర్దించి గురిగింజప్రమాణము మాత్రలుజేసి, పంచదారతో సేవించిన వీర్యము స్తంభించును. రతిసౌఖ్యము, బలము, వర్ణము గలుగజేయును.

—♦ ఆకారకరభాది గుటికలు. —

శ్లో॥ ఆకారకరభశ్శుంఠీ। లవంగం కుంకుమంకణా।
జాతీఫలంజాతిపుష్పం। చందనంకాపికంపృధక్।
చూర్ణయేదహిఫేనంచ। తత్రదద్యాత్పలోన్మితం।
సర్వమేకీకృతంమాష। మాత్రంక్షౌద్రేణభక్షయేత్।
శుక్రస్తంభకరంపుంసా। మిదమానందకారకం।
నారీణాం ప్రీతిజననం। సేవేతనిశికాముకః॥

తా॥ అక్కలకఱ్ఱ, శొంఠి, లవంగము, కుంకుమపువ్వు, పిప్పళ్ళు, జాజికాయ, జాపత్రి, చందనము, ఇవి ప్రత్యేకము. కర్షప్రమాణము, శుద్ధిజేసిన నల్లమందు పలప్రమాణము, వీనినన్నిటిని మెత్తగా చూర్ణముజేసి మాషప్రమాణమును, సాయంకాలమునందు తేనెతో సేవించిన శుక్రము స్తంభించును. ఆనందమును గలుగజేయును. స్త్రీలకు సంతోషము గలుగును.



—♦ లింగవృద్ధి. ♦—

శ్లో॥ మాంసీవాతుఫలంకుష్ఠ। మశ్వగంధాశతావరీ।
తైలేపక్త్వాప్రలేపేన। లింగస్థౌల్యకరంపరం।

జటామాంసి తాడికాయ చెంగల్వకోష్టు పెన్నేరు పిల్లిపీచర వీనికల్కమునకు నాలుగురెట్లు నువ్వులనూనె నూనెకునాలుగురెట్లు నీళ్లుకలిపి తైల పక్వముగ కాచి లింగమునకు లేపనము జేయుచుండిన లింగము వృద్ధిబొందును.

శ్లో॥ గోఘృతమర్క దుగ్ధంచ। మాక్షీకం సమభాగతః।
కాంస్యపాత్రే మర్దయిత్వా। శిశ్నేనిత్యం విమర్దయేత్।
మాసైకమర్దయేనైవ। శైథిల్యంచ వినాశయేత్।
హస్తమైథునజం దుఃఖం। ప్రణశ్యతిన సంశయః॥

తా॥ ఆవునెయ్యి, తేనె, జిల్లేడుపాలు వీనిని సమభాగములుగ కంచుపాత్రయందు మర్దించి లింగమునకు నెలరోజులు మర్దింపుచుండిన హస్తమైథునమువల్ల బుట్టిన దోషము హరించి లింగము వృద్ధిబొందును.

—♦ రసాయనాధికారః—నిశాకల్పము. ♦—

శ్లో॥ నిష్కమాత్రం నిశాచూర్ణ । మధునాసహలోలితం ।
మాసాచ్ఛశికాంతిస్స్యా । ద్విమాసాత్కమలప్రభః ।
త్రిమాసాత్సుంద రాకారో । చతుర్మాసాజ్జ్వరాదిభిః ।
విముక్తః పంచమాసాచ్చ । స్థిరయావన వాగ్భవేత్ ।
షణ్మాసాత్సూర్య సంకాశః । సప్తమాసాన్మనోభవః ।
అష్టమేస్యాత్ప్రసన్నాత్మా । దూరశ్రవణవాగ్నరః ।
నవమాసాదనాయసం । స్త్రీశతంచాధి రోహతి ।

అనేక శాస్త్రవేదీస్యా । ద్దశమాసాన్ని షేవణాత్ ।
మాసాదేకాదశాన్మర్త్యః । సర్వజ్ఞత్వమనాప్నుయాత్ ।
ఇదంతువత్సరం యస్తు । జరామరణవర్జితః ।
క్షీరాహారోభవేన్నిత్యం । హరిద్రాచూర్ణలోలుపః ॥

తా॥ పసపుచూర్ణమును ప్రతిదినము నిష్కప్రమాణమును తేనెతో నొకమాసము సేవించిన చంద్రకాంతియు, రెండు మాసములు సేవించి తామరపద్మముతో సమమైన కాంతియు, మూడు మాసములు సేవించిన మిక్కుటమైన కాంతియు, నాలుగు మాసములు సేవించిన సర్వజ్వరములు విడుచుటయు, అయిదు మాసములు సేవించిన స్థిరయౌవ్వనమును, ఆరు మాసములు సేవించిన సూర్యునితో సమమైన తేజస్సున్ను, ఏడు మాసములు సేవించిన మన్మథునితో తుల్యుడుగను, ఎనిమిది మాసములు సేవించిన నిర్మలాత్ముడుగను, దూరమందుగల ధ్వని వినికిగలవాడును, తొమ్మిది మాసములు సేవించిన నూరుగురు స్త్రీలనైనను పొందువాడుగను, పది మాసములు సేవించిన సర్వశాస్త్రవేత్తయు, పదకొండు మాసములు సేవించిన సర్వజ్ఞుడుగను, పన్నెండు మాసములు సేవించిన జరామరణ రహితుడుగను నగును. పత్థ్యము ఆవుపాలను సేవించవలయును.

## —♦ సారస్వతఘృతము. ♦—

శ్లో॥ సమూలపత్రమాదాయ । బ్రాహ్మీంప్రక్షాళ్యవారిణా ।
ఉదూఖలేక్షోదయిత్వా । రసంవస్త్రేణగాలయేత్ ।
రసేచతుర్గుణేతస్మిన్ । ఘృతపస్థం విపాచయేత్ ।
ఔషధానితుపేష్యాణి । తానిమాని ప్రదాపయేత్ ।



హరిద్రామాలతీకుష్ఠం । త్రివృతాసహరీతకీ ।
ఏతేషాంఫలికాన్ భాగాన్ । శేషాణికార్షికాణితు ।
పిప్పల్యోధవిడంగాని । సైంధవంశర్కరావచా ।
సర్వమేతత్సమాలోడ్య। శనైర్మృద్వగ్నినాపచేత్।
ఏతత్ప్రాశితమాత్రేణ। వాగ్విశుద్ధిశ్చజాయతే।
సప్తరాత్రప్రయోగేణ। కిన్నరైస్సహగీయతే॥
అర్ధమాసప్రయోగేణ। సోమరాజీవపుర్భవేత్।
మాసమాత్రప్రయోగేణ। శ్రుతమాత్రంతుధారయేత్।
హంత్యష్టాదశకుష్ఠాని। అర్శాంసివివిధానిచ।
పంచగుల్మాన్ప్రమేహాంశ్చ। కాసంపంచవిధంతథా।
వంధ్యానాంచైవనారీణాం। నరాణాంచాల్పరేతసాం।
ఘృతంసారస్వతంనామ। బలవర్ణాగ్నివర్ధనమ్॥

తా॥ సరస్వతీ ఆకును సమూలముదెచ్చి కడిగి తొక్కితీసిన స్వరసము నాలుగుప్రస్థములు, ఆవునెయ్యి ఒకప్రస్థము, పసుపు, జాజికాయ, చెంగల్వకోష్ఠు, తెల్లతెగడ, కరక్కాయ, ఇవి ప్రత్యేకము ఒకఫలము, పిప్పళ్ళు, వాయువిడంగములు, సైంధవలవణము, చక్కెర, వస ఇవి ప్రత్యేకము ఒకకర్షము, వీనికల్కమును జేర్చి మందాగ్నితో పాకముజేసి, ఏడుదినములు సేవించిన కిన్నరస్వరము గలుగును. పదిహేనుదినములకు శరీరసౌందర్యముగలుగును. ఒకమాసము సేవించిన విన్నమాత్రమున జ్ఞప్తిగలుగును. అష్టాదశకుష్ఠులు, అర్శస్సు, పంచగుల్మములు, ప్రమేహములు, శ్వాసకాసలు, వంధ్యాదోషము నివర్తించును. బలము, వర్ణము, జఠరదీప్తిగలుగును. దీనిని సారస్వతఘృతమందురు.

## భల్లాతకీరసాయనం.

శ్లో॥ సుపక్వభల్లాతఫలానిసమ్యక్ ద్విధావిదార్యాఢకసమ్మితాని।
విపాచ్యతోయేన చతుర్గుణేన చతుర్థశేషేవ్యపనీయతాని।
పునఃపచేత్క్షీరచతుర్గుణేన ఘృతాంశయుక్తేనయదాఘనంస్యాత్।
సితోపలాషోడశభిఃపలైస్తువిమిశ్ర్యసంస్థాప్యదినానిసప్త।
తతః ప్రయోజ్యాగ్ని బలేనమాత్రాంజయేద్గుదోత్థా నఖిలాన్వికా
రాన్। కచాన్ సునీలాన్ ఘనకుంచితాగ్రాన్ సుపర్ణదృష్టిం
సుకుమారతాంచ। జవం హయానాంచబలం ద్విపానాం స్వరం
మయూరస్య హుతాశదీప్తిం స్త్రీవల్లభత్వం లభతేప్రజాశ్చనిరో
గమబ్దద్విశతానిచాయుః। నచాన్నపానే పరిహార్య మస్తినచాతపే
చాధ్వనిమైథునేచ। ప్రయోగకాలే సకలామయానాం రాజాహ్వ
యం సర్వరసాయనానాం॥

తా॥ చక్కగా పండి రాలిన నల్లజీడిగింజలు, ఒకద్రోణము, నాలుగురెట్లు నీళ్ళు పోసి నాలుగవవంతు మిగులునట్లు కషాయము గాచి వడియగట్టి చల్లబడిన తరువాత నాలుగురెట్లు పాలుజేర్చి నాలుగవవంతు మిగులునట్లు గాచి సమముగ ఘృతముజేర్చి ద్రవము యిరుగువరకు గాచి అందుపదహారు పలములు చక్కెరగలిపి భాండమునందు భద్రపరచి ధాన్యపురాశియందు ఏడురోజులుంచి తీసి బలానుసారముగ సేవించిన గుదజన్య సమస్తరోగములు హరించును. వెంట్రుకలు నల్లగా పెరుగును. అశ్వవేగము గృధ్రదృష్టి గజబలము, నెమలిస్వరము, అగ్నిదీప్తి, సంభోగశక్తి రెండువందలవత్సరములు, ఆయువునిచ్చును. ఇచ్ఛాపథ్యము మైథునము, ఎండ,తిరుగుట, వీనిని వర్జించవలయును. రసాయనమునం దిది శ్రేష్ఠమైనది.



## నిర్గుండీకల్పము.

శ్లో॥ నిర్గుండీమూలచూర్ణంతు। గవాంసర్పిఃపలాష్టకం।
ఘృతంచైవతథాక్షౌద్రం। షోడశంక్షీరకంతథా।
స్నిగ్ధభాండె సమాలోడ్య। ధాన్యరాశౌనిధాపయేత్।
పూర్ణేమాసేతతోద్ధృత్య। సుదినేపుష్యసంయుతే।
బిడాలపాదికామాత్రం। మాసమేకంప్రయోజయేత్।
వలీపలితనిర్ముక్తో। జీవేద్వర్ష శతత్రయం॥

తా॥ వావిలివేళ్ళ చూర్ణము, ఆవునెయ్యి, తేనె, ఇవి ప్రత్యేకము. ఎనిమిదేసి పలములు, ఆవుపాలు, పదహారుఫలములు, ఇటుల వీనిని నేతితో మాగినకుండయం దునిచి ధాన్యరాశియందు నొక మాసముంచి తీసి, పుష్యమీనక్షత్రముతో గూడిన శుభదినము మొదలు నొక మాసము సేవించిన వలీపలితములు హరించి మూడు వందల సంవత్సరములు జీవించును.

జోగినేని వెంకటాఖ్యకృత వైద్య
శిరోమణౌ చికిత్సా ఖండ
స్సమాప్తః.

# వైద్యశిరోమణి.

## రసశుద్ధి.

శ్లో॥ ఇష్టకా చూర్ణమాదాయ। ఖల్వేమర్ద్యంరసంద్రవైః।
విషాగ్నిరాజవృక్షస్య। కృష్ణాచూర్ణైఃరసంద్రవైః।
కుమార్యాస్త్రిఫలానాంచ। కతకస్యచగోక్షురైః।
యది సంశోధితం సూతం సర్వకర్మ సుయోజయేత్॥

తా॥ పాదరసమును ఖల్వములో నునిచి, ఇటుకపొడితో మర్దించి కడుగవలయును. ఇటులనే అతివస, చిత్రమూలము కేల పిప్పలి అనువానిచూర్ణములో కలుబంద రసము గలిపి మర్దించి నీళ్ళ గడుగవలయును. మఱియు త్రిఫలములు, ఇంటుపగింజలు, పల్లేరువేళ్ళు, అను వానిని ప్రత్యేకప్రత్యేకముగ చూర్ణముజేసి, ప్రత్యేకప్రత్యేకముగ నిమ్మపండ్లరసము, కలుబందరసము గలిపి మర్దించి, నీళ్ళగడిగిన రసము శుద్ధియగును. ఇట్టిరసమును సర్వయోగములయందు ప్రయోగింపవలయును.

## ఇంగిలీకములోనుండి రసముదీయు విధము.

శ్లో॥ నింబురసైర్నింబ పత్ర। రసైర్వాయామమాత్రకం।
ఘృష్ట్వాదరదమూర్ధ్వంతు। పాతయేత్ సూతయుక్తివత్।
తతోర్ధ్వపిఠరీలగ్నం। గృహ్ణీయాద్రసముత్తమం।
శుద్ధమేవహితం సూతం। సర్వకర్మ సుయోజయేత్॥

తా॥ ఇంగిలీకమును నిమ్మపళ్ళరసముతోగాని, వేపచెక్క రస



ముతోగాని యొక ఝాము మర్దించి పాతనాయంత్రమునం దిడిపాకముచేసి పైపాత్రయం దంటియుండు రసమును యుక్తిగా గ్రహించి సర్వౌషధములయం దుపయోగించుకొన వలయును.

## గంధకశుద్ధి.

శ్లో॥ సాజ్యభాండేపయః క్షిప్త్వా। ముఖంవస్త్రేణ బంధయేత్।
తత్పృష్ఠేచూర్ణితం గంధం। క్షిప్త్వాస్రావేణశోధయేత్।
భాండంనిక్షిప్యభూమ్యంత। రూర్ధ్వేదేయంపుటంలఘు।
తతఃక్షీరేద్రుతం గంధం। శుద్ధం యోగేషుయోజయేత్॥

తా॥ నేతికుండలో పాలుబోసి దానిమూతికి వస్త్రముగట్టి దానిపై గంధకచూర్ణమునుబఱచి యాకుండమూతిని మూకిటిచే మూసి చీలమన్ను లేపనముజేసి మూకుడువరకు నొకగుంటలోపాతి దానిపై పిడకలతో లఘుపుటంబిడిన నందలి గంధకము గరగి పాలలో స్రవించును. పిదప దానిని సాంగశీతలమునకీసి ఔషధములలో ప్రయోగింపంజను.

## ఇంగిలీకశుద్ధి.

శ్లో॥ హింగులం స్తన్యపయసా। మర్దితం శుద్ధిమాప్నుయాత్।
జంబీరఫలజద్రావైర్మర్ద్యం। శుద్ధిర్భవిష్యతి॥

తా॥ ఇంగిలీకమును చనుపాలతోగాని, నిమ్మపండ్ల రసముతోగాని మర్దించిన శుద్ధియగును.

## తాళకశుద్ధి.

శ్లో॥ తాళకంకణశః కృత్వా। తచ్చూర్ణం కాంజికేక్షిపేత్।
డోలాయంత్రేణయామైకం। తతః కూష్మాండజద్రవైః।
తిలతైలే పచేద్యామం। యామంచత్రిఫలాజలే।

చూర్ణోదకేచయామైకం । పక్వంశుద్ధ్యతితాళకం ॥

తా॥ తాళకమును రేకులుగజేసి బట్టను మూటగట్టి డోలాయంత్రమున కాంజికముతో నొకఝామును, గుమ్మిడికాయరసముతో నొకఝామును, నువ్వులఝానెతో నొకఝామును, త్రిఫలకషాయముతో నొకఝామును, సున్నపునీళ్లతో నొకఝామును వండిన తాళకము శుద్ధియగును.

## —♦ మణిశిలశుద్ధి. ♦—

శ్లో॥ జంబీరస్యరసేనైవ। పాచయేచ్చమనశ్శిలాం।
డోలాయంత్రేచతుర్యామం। శుద్ధిర్భవతినిశ్చయం॥

తా॥ మణిశిలను డోలాయంత్రమున నిమ్మపళ్లరసముతో నాలుగుఝాములు వండిన శుద్ధియగును.

## —♦ ఉల్లిపాషాణశుద్ధి. ♦—

శ్లో॥ మధునాపాచయేద్యామం। శనైర్మృద్వగ్నినాతతః।
ఉల్లిపాషాణశుద్ధిశ్చ। భవేదేవంవిశారదః॥

తా॥ ఉల్లిపాషాణమును తేనెతో నెకఝాము మందాగ్నితో మెల్లగవండిన శుద్ధియగును.

## —♦ మాక్షికశుద్ధి. ♦—

శ్లో॥ త్రిఫలస్యకషాయేణ। మాక్షికంయామమాత్రికం।
డోలాయంత్రేపచేచ్ఛుద్ధి। ర్వైద్యశాస్త్రస్యనిశ్చయం॥

తా॥ మాక్షికమును డోలాయంత్రమున త్రిఫలకషాయముతో ఝామువండిన శుద్ధియగును.

## —♦ కఫరిశుద్ధి. ♦—

శ్లో॥ కఫరింఫలమాత్రించ। చూర్ణంకృత్వావిమర్దయేత్।

END OF
TITLE